


# విజయభాను

44th వార్షికోత్సవం విజయభాను

విశాఖపట్నం, గురువారం 04-03-2021 | VIJAYABHANU DAILY ★ VISAKHAPATNAM | సంపుటి : 43 సంచిక : 148 పేజీలు : 8 వెల : 1 రూపాయి

## సహకార వ్యవస్థలు
# పారదర్శకంగా ఉండాలి

### సహకార రంగంపై సీఎం వైఎస్ జగన్ సమీక్ష



అమరావతి : సహకార వ్యవస్థలు పారదర్శకంగా ఉండాలని, ఎక్కడా కూడా అవినీతి ఉండకూడదని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. సహకార రంగంపై క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బుధవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో సహకార బ్యాంకులు, ప్రాథమిక సహకార వ్యవసాయ పరపతి సంఘాల పనితీరుపై సీఎం వైఎస్ జగన్‌కు అధికారులు వివరాలు అందజేశారు. కడప, కర్నూలు, అనంతపురం, ఏలూరు డీసీసీబీలు నిర్వీర్య దశలో ఉన్నాయని అధికారులు నివేదించారు. వాటి లైసెన్స్‌లు కూడా రద్దయ్యే అవకాశం ఉందని తెలిపారు. 45 శాతం పీఏసీఎస్‌లు పూర్తిగా నష్టాల్లో ఉన్నాయని వెల్లడించారు. 49 శాతం మండలాలకు డీసీసీబీ బ్రాంచ్ నెట్‌వర్క్‌తో అనుసంధానం లేదని, తక్కువగా రుణాలు ఇవ్వడంతోపాటు మోసాలు అధికంగా జరుగుతున్నాయని వెల్లడించారు. కేవలం పంటరుణాలకే పరిమితం అవుతున్నాయని తెలిపిన అధికారులు సాంకేతిక పరిజ్ఞానాన్ని కూడా వాడుకోవడం లేదని వివరించారు. ఈ కార్యక్రమానికి వ్యవసాయ, సహకారశాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ పూనం మాలకొండయ్య, సహకారశాఖ స్పెషల్ సెక్రటరీ వై మధుసూదనరెడ్డి, కమిషనర్ అండ్ రిజిస్ట్రార్ ఆఫ్ కోపరేటివ్ సొసైటీస్ బాబు, ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు.

**సహకార వ్యవస్థ బలోపేతం- సిఫార్సులు**

సహకార వ్యవస్థను బలోపేతం చేసి, సమర్ధవంతగా నడపడానికి యాజమాన్య పద్ధతుల్లో ఎన్ఏబీసీఓఎన్ఎస్ (నాబార్డ్ కన్సల్టెన్సీ సర్వీసెస్-నాబ్కాన్స్) సిఫార్సులపై సమావేశంలో చర్చించారు. సమగ్రమైన బ్యాంకు సేవలు కోసం ఆప్కాబ్, డీసీసీబీల నుంచి పీఏసీఎస్‌ల వరకు కంప్యూటరీకరణ చేయాలని సీఎం జగన్ సూచించారు. పీఏసీఎస్‌లు క్రెడిట్ సేవలతో పాటు నాన్ క్రెడిట్ సేవలు కూడా అందించాలని, పీఏసీఎస్ నెట్‌వర్క్‌ను మరింత విస్తరించాలని ఆదేశించారు. ఇందులో భాగంగా ప్రతీ 3 ఆర్బీకేలకు ఒక పీఏసీఎస్ ఉండేలా చూడాలని ప్రతిపాదించారు. ఆప్కాబ్, డీసీసీబీ బోర్డుల్లో నిపుణులైన వారిని నియమించాలని అన్నారు. వ్యవసాయం, బ్యాంకింగ్, ఆర్థిక, అకౌంటెన్సీల్లో నిపుణులైన వారిని బోర్డుల్లోకి తీసుకురావాలని సిఫార్సు చేశారు. బోర్డుల్లో మూడింట ఒక వంతు మందిని డైరెక్టర్లుగా నియమించాలని, బోర్డులో సగం మంది ప్రతి రెండు న్నర సంవత్సరాలకు విరమించేలా ఏపీసీఎస్ యాక్ట్‌కు

తరువాయి 2లో..

# వైసీపీ లోకి కాశీ విశ్వనాధ్

### టీడీపీ కి గట్టి షాక్

### వైసీపీ కండువా కప్పుకున్న గంటా ప్రధాన అనుచరుడు

### విశాఖలో మరింత బలం పుంజుకున్న వైసీపీ

### జీవీఎంసీ ఎన్నికలలో క్లీన్ స్వీప్ దిశగా వైసీపీ

### కార్యక్రమానికి మంత్రి అవంతి గైరుహాజరు



మధురవాడ : విశాఖ టిడిపి కి గట్టి షాక్ తగిలింది.మరో వారం రోజుల్లో జీవీఎంసీ ఎన్నికలు ఉండడంతో టీడీపీ నేతలు వైకాపా పార్టీ లోకి క్యూ కడుతున్నారు. రాష్ట్రంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జోరు తో ప్రతిపక్షం టిడిపి లో ఉన్న కీలక నేతలు ఇప్పుడు వైకాపా గూటికి చేరుతున్నారు.తాజాగా విశాఖ నార్త్ ఎమ్మెల్యే టిడిపి సీనియర్ నేత గంటా శ్రీనివాసరావు అనుచరుడు కాశీ విశ్వనాథ్ బుధవారం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. వైసీపీ పార్టీ పార్లమెంటరీ నేత,రాజ్యసభ సభ్యులు

తరువాయి 8లో..

# ప్రతిభావంతులకు మెండుగా అవకాశాలు

### ప్రధాని నరేంద్రమోదీ



దిల్లీ: దేశంలో ప్రతిభ కలిగిన యువతకు చాలా రంగాల్లో అవకాశాలు మెండుగా ఉన్నాయని ప్రధాని నరేంద్రమోదీ అన్నారు. విద్యారంగంలో బడ్జెట్ కేటాయింపుల అమలు అంశంపై బుధవారం నిర్వహించిన వెబినార్‌లో ఆయన ప్రసంగించారు. 'కేంద్ర బడ్జెట్‌లో ఆరోగ్యం తర్వాత విద్య, నైపుణ్యాలు, పరిశోధనలు, ఆవిష్కరణలు వంటి రంగాలపైనే ఎక్కువగా దృష్టి సారించాము. అంతేకాకుండా విద్యను ఉపాధి మార్గాలతో అనుసంధానం చేయడానికి మేం చేస్తున్న ప్రయత్నాలను బడ్జెట్ మరింత విస్తృతం చేస్తోంది. ఆ ప్రయత్నాల ఫలితంగానే.. నేడు భారత్ సైంటిఫిక్ పబ్లికేషన్‌లో తొలి మూడు దేశాల్లో స్థానం సంపాదించింది' అని మోదీ వెల్లడించారు.

విజ్ఞానం, పరిశోధనలపై పరిమితులు విధించడం అంటే దేశలో ప్రతిభకు అన్యాయం చేయడమే అని మోదీ అభిప్రాయపడ్డారు. దేశంలో ప్రతిభ కలిగిన యువతకు అంతరిక్షం, అటామిక్ ఎనర్జీ, డీఆర్‌డీవో, వ్యవసాయం సహా పలు రంగాల్లో అవకాశాలు మెండుగా ఉన్నాయన్నారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన నూతన విద్యావిధానం స్థానిక భాషలకు ప్రోత్సాహం కల్పిస్తోందని చెప్పారు. కాబట్టి, ఇప్పుడు అన్ని భాషల్లో అత్యుత్తమ కంటెంట్‌ను రూపొందించాల్సిన బాధ్యత ఆయా భాషా నిపుణులపై ఉందని సూచించారు.

### కొత్త వ్యాధులతో పోరాటానికి
# సిద్ధంగా ఉండాలి
### : వెంకయ్యనాయుడు



చెన్నై : కరోనా మహమ్మారి వంటి కొత్తగా పుట్టుకొస్తున్న వ్యాధులను ఆరంభంలోనే ఎదుర్కొని, వాటితో పోరాడేందుకు సిద్ధంగా ఉండాలని శాస్త్రవేత్తలు, పరిశోధకులకు ఉపరాష్ట్రపతి ఎం వెంకయ్యనాయుడు సూచించారు. హఠాత్తుగా, మునుపెన్నడూ చూడని సమస్యలు, మహమ్మారులను ఎదుర్కొనే విషయంలో మనమెంతటి అప్రమత్తత

తరువాయి 2లో..

# ఏపీలో కొత్తగా 135 కరోనా కేసులు

అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో గడిచిన 24 గంటల్లో 36,970 కరోనా పరీక్షలు నిర్వహించగా.. 135 కేసులు నిర్ధారణ అయ్యాయి. చిత్తూరు జిల్లాలో ఒక్కరు ప్రాణాలు కోల్పోయారు. ఈ మేరకు రాష్ట్ర వైద్యారోగ్య శాఖ బులెటిన్ విడుదల చేసింది. దీంతో రాష్ట్రంలో నమోదైన మొత్తం కేసుల సంఖ్య 8,90,215కి చేరింది. రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటివరకు 7,170 మంది బాధితులు ప్రాణాలు కోల్పోయారు. ఒక్కరోజు వ్యవధిలో రాష్ట్రంలో 82 మంది పూర్తిగా కోలుకోగా.. ఇప్పటివరకు రాష్ట్రంలో కోలుకున్న వారి సంఖ్య 8,82,219కి చేరింది. ప్రస్తుతం రాష్ట్రంలో 826 యాక్టివ్ కేసులున్నట్లు ఆరోగ్య శాఖ తెలిపింది. ఇప్పటివరకు రాష్ట్రంలో 1,40,47,174 కరోనా సాంపుల్స్‌ని పరీక్షించినట్లు ఆరోగ్య శాఖ బులెటిన్‌లో వెల్లడించింది




# రాష్ట్రంలో ఏ ప్రాంతాల్లోనైనా లబ్ధిదారులు రేషన్ తీసుకొనే విధంగా పోర్టబిలిటీ

**- నిరంతరాయంగా నిత్యవసర సరకులు పంపిణీ జరగాలి**

**- ప్రభుత్వం నాణ్యమైన తూకంతో బియ్యం పంపిణీ చేస్తుందని లబ్ధిదారులు సంతృప్తి**

**రాష్ట్ర పౌర సరఫరాల శాఖ కమిషనర్ కోన శశిధర్**



విశాఖపట్నం : రాష్ట్రంలో ఏ ప్రాంతంలోనైనా లబ్ధిదారులు రేషన్ తీసుకొనే విధంగా పోర్టబిలిటీ ఉన్నట్లు రాష్ట్ర పౌర సరఫరాల శాఖ కమీషనర్ కోన శశిధర్ పేర్కొన్నారు. బుధవారం కొత్తగా ప్రారంభించిన ప్రజా పంపిణీ వ్యవస్థపైన, పంపిణీలో ఉన్న సమస్యలు, తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ వి. వినయ్ చంద్, సంబంధిత అధికారులతో ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కోటి 50 లక్షల మందికి ప్రతీ నెల క్రమం తప్పకుండా నిత్యవసర సరకులు అందించండం గొప్ప విషయమన్నారు. సంచార వాహన యూనిట్లు ద్వారా నిత్యవసర సరకులు తీసుకొనే సౌకర్యం పొందడానికి వీలుగా వాలంటీర్లు ముందు రోజు కూపన్లు పంపిణీ చేసి సరకులు పంపిణీ విషయమై తెలియజేస్తారన్నారు. సరకులు సక్రమంగా సకాలంలో పొందేందుకు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజా పంపిణీ వ్యవస్థను సందర్శించిన సమయంలో కార్డు దారులు యొక్క సంతృప్తి స్థాయిని ఆయన పరిశీలించగా, సరియైన తూకంతో నాణ్యమైన సరకులు అందుతున్నాయని కార్డుదారులు సంతృప్తి వ్యక్తం చేసినట్లు చెప్పారు. ఎవరైనా ఎం.డి. ఆపరేటర్లు పని వదిలిపెట్టినట్లైతే వెంటనే ఆశక్తి గల వారితో భర్తీ చేసి నిరంతరాయంగా పంపిణీ జరిగేటట్లు చూడాలని ఆదేశించారు. ఎం.డి.యు. లో ఉన్న తూనిక యంత్రాలను మరల ఒక సారి తనిఖీ చేసి ఒక వేళ మరమ్మత్తులు ఏమైనా ఉంటే తక్షణమే మరమ్మత్తులు చేపట్టాలని తూనికలు, కొలతలు శాఖ ఉప నియంత్రణాధికారిని ఆదేశించారు. ప్రతీ రోజు రోజంతా పంపిణీ జరిపితే సచివాలయం వద్ద లేదా అందరికీ అనువైన ప్రదేశంలో సాయంత్రం 6 గంటలు నుండి 7 గంటలు వరకు వాహనం నిలిపి కార్డు దారులకు నిత్యవసర సరకులు పంపిణీ చేయాలన్నారు. వాలంటీరు తన పరిధిలో గల కార్డుదారులు గుమిగూడకుండా పంపిణీ చేస్తే సమస్యలు ఉండవన్నారు. ఏజన్సీలో కార్డు దారులకు ఇబ్బంది లేకుండా ఇంటి వద్దకే రేషన్ చేర్చడానికి ఐ.టి.డి.ఎ. పి.ఓ.తో మాట్లాడి తగు చర్యలు తీసుకోవాలని పాడేరు ఆర్.డి.ఓ. లక్ష్మి శివ జ్యోతిని ఆదేశించారు. ప్రభుత్వం సరియైన తూకంతో నాణ్యమైన సరకులు అందిస్తున్నట్లు ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. జిల్లాలోని సబ్ కలెక్టర్, ఆర్డిఓల అభిప్రాయాలను తీసుకున్నారు. అంతకు ముందు జిల్లా కలెక్టర్ వి. వినయ్ చంద్ జిల్లాలో జరుగుచున్న ప్రజా పంపిణీ వ్యవస్థపై కమీషనర్ కు వివరించారు. ఈ సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ ఎం. వేణుగోపాల్ రెడ్డి, నర్సీపట్నం డివిజన్ సబ్ కలెక్టర్ ఎన్. మౌర్య, విశాఖపట్నం, అనకాపల్లి, పాడేరు డివిజన్ల ఆర్డిఓలు పెంచల కిషోర్, సీతారామారావు, లక్ష్మి శివ జ్యోతి, డిఎస్ఓలు శివ ప్రసాద్, నిర్మాలాభాయ్, పౌర సరఫరాల డిఎం టి. వెంకటరమణ, తూనికలు కొతలతలు శాఖ ఉప నియంత్రణాధికారి సుదర్శన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# జలకళ లక్ష్యాలు పూర్తి చేయాలి

## రైతులు బోర్లకు ఆన్‌లైన్ లో దరఖాస్తు చేయాలి




శ్రీకాకుళం : జలకళ లక్ష్యాలు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ జె నివాస్ ఆదేశించారు. జలకళ బోర్లకు రైతులు www.ysr-jalakala.ap.gov.in వెబ్సైట్ లో ఆన్ లైన్ ద్వారా దరఖాస్తు చేయవచ్చని కలెక్టర్ చెప్పారు. వ్యవసాయ శాఖ అధికారులు గ్రామాల్లో రైతులతో సమావేశాలు నిర్వహించి దరఖాస్తు చేయుటకు సహకరించాలని ఆదేశించారు. జలకళ ద్వారా రైతులకు ప్రయోజనం కలుగుతుందని చెప్పారు. ఉచితంగా ప్రభుత్వం బోర్లను వేయడం జరుగుతుందని తెలిపారు. జలకళ లక్ష్యాలు, పనుల ప్రగతిని బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సంబంధిత అధికారులతో సమీక్షించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జియాలజిస్టులు త్వరితగతిన పరిశీలన పూర్తి చేయాలని ఆదేశించారు. ఇప్పటికి 10 శాతం మాత్రమే పూర్తి చేయడం పట్ల ప్రశ్నించారు. కనీసం రెండు మండలాలకు ఒక జియాలజిస్టును ఏర్పాటు చేయాలని సంబంధిత ఏజెన్సీని ఆదేశించారు. నియోజకవర్గంలో కనీసం రెండు రిగ్ లు ఉండాలని ఆయన ఆదేశించారు. జలకళ కార్యక్రమం జిల్లాకు అత్యంత ప్రయోజనకరమని అన్నారు. ఖరీఫ్ లో 8 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించగా, రబీలో కేవలం 40 లేదా 50 వేల టన్నులు మాత్రమే సేకరణ జరుగుతుందని చెప్పారు. మందస, పాతపట్నం, భామిని తదితర మండలాల్లో సాగునీటి సదుపాయాలు లేవని, జలకళ ద్వారా లబ్ది పొందగలరని అన్నారు. ఉపాధి హామీ మెటీరియల్ కాంపోనెంట్ పనులు బాగా జరుగుటకు కృషి చేయాలన్నారు. ఆసరా, సంక్షేమం జాయింట్ కలెక్టర్ ఆర్.శ్రీరాములు నాయుడు మాట్లాడుతూ లక్ష్యాలను చేరుటకు సరాసరిన రోజుకు నాలుగు బోర్లు తవ్వాలని పేర్కొన్నారు. అధికంగా ఏ ప్రాంతాల్లో తవ్వాలో గుర్తించాలని ఆదేశించారు. రిగ్ లను జిల్లా నీటియాజమాన్య సంస్థ ఏపిడిలు, జియాలజిస్టుల ఆధ్వర్యంలో ఉంచాలని పేర్కొన్నారు. జిల్లా నీటియాజమాన్య సంస్థ పిడీ హెచ్.కూర్మారావు మాట్లాడుతూ కనీసం 2.50 ఎకరాలు ఉండాలన్నారు. జిల్లాలో వెయ్యి బోర్లు లక్ష్యం కాగా 990 బోర్లు ఇంకా తవ్వాలని ఆయన తెలిపారు. 1141 దరఖాస్తులు అందాయని ఆయన అన్నారు. జిల్లాలో మూడు రిగ్ ఏజెన్సీలు పనిచేస్తున్నాయని ఆయన చెప్పారు. ఈ సమావేశంలో భూగర్భ జలాల శాఖ డిడి సి.ఎస్.రావు, జిల్లా నీటియాజమాన్య సంస్థ ఏపిడిలు డా.విద్యాసాగర్, పి.రాధ, రోజారాణి, అలివేలు, శైలజ, రామారావు, జియాలజిస్టులు, రిగ్ యజమానులు తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ అభ్యర్థులకు బీ-ఫారంలు అందజేసిన రత్నాకర్



అనకాపల్లి : అనకాపల్లి నుండి పోటీ చేస్తున్న ఐద వార్డుల వైసీపీ అబ్యరుదలకు ఆ పార్టీ నాయకులు రత్నాకర్ బుధవారం డిఫారంలు అందజేసారు. రింగ్ రోడ్‌లో పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో వైసీపీ అభ్యర్థులు పీలా సౌజన్య, కొణతాల నీలిమ, మందపాటి సునీత, జాజుల ప్రసన్నలక్ష్మి, పలక యశోధలకు వీటిని అందజేసారు. ముందుగా మాజీ మంత్రి దాడి వీరభద్రరావు ఆశీర్వాదం తీసుకున్నారు. అనంతరం వారు గెలివాలని ఆశీర్వదించారు. వీలైనంత ఎక్కువ మందిని కలవాలన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి చేపడుతున్న సంక్షేమాలను ఓటర్లకు వివరిస్తే గెలుపు కాయమన్నారు. పార్టీ మేయర్ పీఠం కైవసం చేసుకోవడానికి సిద్దంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జాజుల రమేష్, మందపాటి జానకిరామరాజు, కొణతాల భాస్కరరావు, పీలా రాము తదితరులు పాల్గొన్నారు.

## దారమట్టాన్ని సందర్శించిన ఏఎస్పీ తుహిన్‌సిన్హా



గొలుగొండ : గొలుగొండ మండలం ధారమట్టాన్ని బుధవారం నర్సీపట్నం ఏఎస్పీ తుహిన్‌సిన్హా సందర్శించారు. ఈ నెల 11న మహాశివరాత్రి సందర్భంగా ఏర్పాట్లు చేయాలని సూచించారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలని ఏఎస్పీ అన్నారు. ఆయన వెంట సిఐ శ్రీనివాసరావు, ఎస్సై ధనుంజయనాయుడు పాల్గొన్నారు.

# బాలల ఆరోగ్యమే దేశ సౌభాగ్యం

### - జిల్లా కలెక్టర్ జె.నివాస్ -



శ్రీకాకుళం : బాలలు ఆరోగ్యంగా ఉంటేనే దేశం సౌభాగ్యంగా ఉంటుందని జిల్లా కలెక్టర్ జె.నివాస్ అభిప్రాయ పడ్డారు. జాతీయ నులి పురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా స్థానిక ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో డీ-వార్మింగ్ మాత్రల పంపిణీ కార్యక్రమం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో బుధవారం జరిగింది. ఈ కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్య అతిధిగా పాల్గొని విద్యార్థులకు డీ వార్మింగ్ మాత్రలు (అల్బెండ్ జోల్ 400 మి.గ్రా ) వేసి నమిలి తినిపించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలల్లో చదువుకునే విద్యార్థులు 4 లక్షల 42 వేల 328 మంది ఉన్నారని అన్నారు. అంగన్వాడీ కేంద్రాల్లో 1 లక్ష 52 వేల 486 మంది పిల్లలు ఉన్నారని, బడికి వెళ్లని పిల్లలు 3 వేల 251 మంది వెరశి 5,98,065 మంది పిల్లలు ఉన్నారని కలెక్టర్ చెప్పారు. వీరందరికీ ఈ నెల 9 వరకు డీ-వార్మింగ్ మాత్రలను వేయించడం జరుగుతుందని చెప్పారు. అంగన్వాడీ కేంద్రాల్లోని 1 నుండి 2 సం.ల పిల్లలకు సగం మాత్ర (200 మి.గ్రా ), 2 నుండి 5 ఏళ్ల వారికి 1 మాత్ర , 6 నుండి 19 ఏళ్ళు లోపు గల పాఠశాల, కళాశాలలకు వెళ్లని పిల్లలకు అంగన్వాడీ కార్యకర్తల ద్వారా మాత్రలను వేయించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ప్రతి పాఠశాలలో ఉదయం 08.00 గం.ల నుండి సాయంత్రం 05.00 గం.ల వరకు నిర్దేశించిన ప్రణాళిక పద్ధతిలో కార్యక్రమం జరుగుతుందని అన్నారు. మధ్యాహ్నం భోజనం తరువాత ప్రతి విద్యార్థికి 1 మాత్ర నమిలి తినిపించడం జరుగుతుందని తెలిపారు. ఈ మాత్రలు తీసుకోవడం వలన ఏ విధమైన దుష్పరిణామాలు ఉండవని , ఒకవేళ దుష్పరిణామాలు కనిపించినట్లయితే దగ్గరలోని పి.హెచ్.సి వైద్యాధికారిని సంప్రదించాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య శాఖాధికారి డా.ఎం.సి.చంద్రనాయక్, అదనపు వైద్య శాఖాధికారి డా.బి.జగన్నాథరావు, రాష్ట్రీయ బాల స్వాస్త్య కార్యక్రమం జిల్లా సమన్వయ అధికారి డా. కె.అప్పారావు, డా.కె.కృష్ణమోహన్, జిల్లా విద్యా శాఖాధికారి కె.చంద్రకళ, సమగ్ర శిక్ష ప్రాజెక్టు అధికారి పైడి వెంకట రమణ, పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు ఎం.వాగ్దేవి, ఇతర ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# చోడవరంలో మూడు టన్నుల 40 కిలోల గంజాయి పట్టివేత

### - ఒకరి అరెస్టు






పట్టుబడ్డ గంజాయి మూటలు పరిశీలిస్తున్న పోలీసులు



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న చోడవరం సీఐ సయ్యద్ ఇలియాస్ మహమ్మద్, ఎస్ఐ విభూషణరావు

చోడవరం : విశాఖ ఏజెన్సీ ప్రాంతం నుండి చోడవరం మీదుగా అనకాపల్లి వైపు అక్రమంగా తరలిస్తున్న మూడు టన్నుల, 40 కిలోల గంజాయిని చోడవరం పోలీసులు బుధవారం ఉదయం పట్టుకున్నారు. పోలీసులకు అందిన విశ్వసనీయ సమాచారం మేరకు చోడవరం సీఐ సయ్యద్ ఇలియాస్ మహమ్మద్ ఆదేశాల మేరకు ఎస్ఐ అట్టాడ విభూషణ రావు, సిబ్బందితో కలసి పోలీస్ స్టేషన్కు సమీపంలో వాహనాలను తనిఖీ చేస్తుండగా ఏపీ 04, వి 6908 ఎస్ ఎన్ ఎల్ గూడ్స్ వ్యాన్ లో తవుడు బస్తా లు మాటున 76 ప్లాస్టిక్ సంచులతో గంజాయిని. అక్రమంగా తరలిస్తుండగా గెజిటెడ్ అధికారి పర్యవేక్షణలో వాహనాన్ని తనిఖీ నిర్వహించి, గంజాయిని పట్టుకున్నారు. వాహనాన్ని నడుపుతున్న ముంచంగిపుట్టు మండలం, జోల పుట్టు గ్రామానికి చెందిన పూజారి ప్రసాద్ కుమార్ (25) ను అరెస్టు చేసి, వివిధ సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్లు సి ఐ మహమ్మద్ తెలిపారు. పట్టుబడ్డ గంజాయి విలువ పోలీసుల లెక్కప్రకారం సుమారు 70 లక్షల వరకు ఉంటుందని అంచనా వేయగా, బహిరంగ మార్కెట్లో సుమారు ఒక కోటి యాభై లక్షల వరకు ఉంటుందని భావిస్తున్నారు. గంజాయి పట్టివేత లో చాకచక్యంగా వ్యవహరించిన ఎస్ఐ అట్టాడ వి భూషణ రావు, పోలీసు సిబ్బందిని సి ఐ అభినందించారు.

మొదటి పేజీ తరువాయి

## సహకార వ్యవస్థలు పారదర్శకంగా ఉండాలి

సవరణ తీసుకురావాలని పేర్కొన్నారు. అలాగే పీఏసీఎస్‌ల్లో కూడా మూడింట ఒక వంతు మంది ప్రొఫెషనల్స్‌ను తీసుకురావాలని, గ్రామ సచివాలయాల్లో వ్యవసాయ అసిస్టెంట్లను పీఏసీఎస్ సభ్యులుగా తీసుకురావాలని తెలిపారు. ఈ మేరకు చట్ట సవరణకు సీఎం అంగీకారం తెలిపారు. పీఏసీఎస్‌ల్లో క్రమం తప్పకుండా నిపుణులైన వారితో ఆడిటింగ్‌కు నిర్ణయం తీసుకోగా రిపోర్టుల్లో వ్యత్యాసం కనిపిస్తే ఏంచేయాలన్న దానిపైన కూడా కార్యాచరణ ఉండాలని సీఎం అన్నారు. థర్డ్‌పార్టీతో స్వతంత్రంగా విచారణ చేయించాలని ఆదేవంచారు.

**డీసీసీబీల్లో మెరుగైన పనితీరు**

- డీసీసీబీల నుంచి చక్కగా రుణాలు అందాలని సీఎం జగన్ అన్నారు. ఇంకేమన్నారో ఆయన మాటల్లోనే... రుణాలు ఎవరికి ఇవ్వాలి, ఎలా ఇవ్వాలి అన్నదానిపై నిర్దిష్ట విధివిధానాలు ఉండాలి. ఈ విధివిధానాలకు లోబడే అందరి పనితీరు ఉండాలని స్పష్టీకరణ వ్యవసాయం, దాని అనుబంధ రంగాల్లో చేపడుతున్న కార్యక్రమాలకు డీసీసీబీలు దన్నుగా నిలిచేలా పలు సిఫార్సులు కోఆపరేటివ్ బ్యాంకుల మార్కెట్‌షేర్ 20 శాతం వరకు పెంచాలని నిర్ణయం

ఆర్బీకేల కార్యక్రమాలకు ఆర్థికంగా అండగా నిలిచేలా డీసీసీబీల రుణ ప్రణాళికలు అలాగే ఫుడ్ ప్రాసెసింగ్ చేసే ఎంఎస్‌ఎంఈలకు దన్నుగా ఉండేలా రుణ కార్యక్రమాలు డీసీసీబీ బ్యాంకుల పట్ల ప్రజల్లో ఉన్న ప్రతికూల స్వభావం పోవాలి

**విశ్వాసం, నమ్మకం కలిగించాలి**

నాణ్యమైన సేవలు అందాలి

సహకార సంఘం ఆర్థిక కార్యకలాపాల్లో రాజకీయ జోక్యం ఉండకూడదు

డీసీసీబీ బ్యాంకుల సమర్థత పెరగాలి, మంచి యాజమాన్య పద్దతులు రావాలి

పీఏసీఎస్‌లలో నిర్దిష్ట సమయంలోగా కంప్యూటరీకరణ

రుణాలు ఇవ్వడంలో మంచి ప్రమాణాలు పాటించాలి

మూడు నెలల్లో కంప్యూటరీకరణకు ప్రణాళిక

వచ్చే ఏడాది మార్చి లోగా స్థిరీకరణ

చక్కెర కర్మాగారాల్లో ఇథనాల్ ఉత్పత్తిపై దృష్టి సారించాలి

దీనివల్ల చక్కెర కర్మాగారాలకు ఊరట లభిస్తుంది మల్టీపర్పస్ సెంటర్లపై సీఎం సమీక్ష.. వ్యవసాయం అనుబంధరంగాల్లో విప్లవాత్మక మార్పుగా ప్రభుత్వం చేపడుతున్న మల్టీపర్పస్ సెంటర్ల నిర్మాణంపైనా సీఎం సమీక్ష నిర్వహించారు.

గోడౌన్ల నిర్మాణానికి ఏప్రిల్ 15 కల్లా టెండర్ల ఖరారు.

ఏడాది కాలంలో నిర్మాణాల పూర్తికి కార్యాచరణ ప్రణాళిక

ప్రతి ఆర్బీకే పరిధిలోనూ మల్టీపర్పస్ సెంటర్లు

మల్టీపర్పస్ సెంటర్లలో రానున్న గోడౌన్లు, డ్రైయింగ్‌యార్డులు, కోల్డు రూమ్‌లు, పంటల సేకరణకేంద్రాలు ఇతర వ్యవసాయ పరికరాలు, సామగ్రి

మొత్తం వీటన్నింటి కోసం సుమారు రూ.12 వేల కోట్లు ఖర్చు చేయనున్న ప్రభుత్వం

**పాలవెల్లువ కార్యక్రమంపైనా సీఎం సమీక్ష**

ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాల వల్ల రైతులకు మంచి రేటు దొరుకుతోందని అధికారులు సీఎంకు తెలిపారు. మిగతా జిల్లాలకూ ప్రాజెక్టును విస్తరిస్తున్నామని పేర్కొన్నారు.

వైఎస్సార్ జిల్లాలో గతంలో లీటరు గేదెపాలు రూ. 44.31, ఇప్పుడు 53.95 రైతుకు అదనంగా రూ. 9.64 లబ్ధి అదే లీటరు ఆవుపాలకు గతంలో వచ్చే రేటు రూ.25, ప్రస్తుతం 32.80 రైతుకు అదనంగా లబ్ధి రూ.7.80 చిత్తూరు జిల్లాలో గతంలో లీటరు గేదెపాలు రూ. 43.25, ప్రస్తుతం రూ. 52 రైతుకు అదనంగా రూ. 8.75 అదే లీటరు ఆవుపాలకు గతంలో వచ్చే రేటు రూ.26, ప్రస్తుతం 34.13 రైతుకు అదనంగా లబ్ధి రూ.8.13

ప్రకాశం జిల్లాలో గతంలో రూ.45, ప్రస్తుతం రూ. 59.15 రైతుకు అదనంగా రూ.14.15 అదే లీటరు ఆవుపాలకు గతంలో వచ్చే రేటు రూ.24, ప్రస్తుతం 32.78

రైతుకు అదనంగా లబ్ధి రూ.8.78

## కొత్త వ్యాధులతో పోరాటానికి సిద్ధంగా ఉండాలి

ప్రదర్శించాలనే అంశాన్ని కరోనా నేర్పించిన విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. 'గ్లోబల్ బయో ఇండియా-2021' సదస్సు ముగింపు సమావేశం, అవార్డుల ప్రదానోత్సవం కార్యక్రమంలో ఇంటర్నెట్ ద్వారా ఉపరాష్ట్రపతి పాల్గొన్నారు. ఇటీవల కొంతకాలంగా వివిధ పరిశ్రమలకు, రంగాలకు బయోటెక్నాలజీ వెన్నెముకగా నిలుస్తోందని పేర్కొన్నారు. పారిశ్రామిక విధానానికి నాలుగు ప్రధాన స్తంభాలైన సృజనాత్మకత, అభివృద్ధి, స్థానిక ప్రతిభ, ఉన్నత విలువల ఆధారిత సంరక్షణ వంటి ఆధారంగా నిర్మితమైన భారత బయోటెక్ రంగం, బయో ఎకానమీ దిశగా పరివర్తనం చెందుతోందన్నారు. కరోనా మహమ్మారి కారణంగా తలెత్తిన ఆరోగ్య సంక్షోభాన్ని నివారించేందుకు భారత బయోటెక్నాలజీ విభాగం చేసిన కృషిని వెంకయ్యనాయుడు ప్రశంసించారు.

బయోటెక్ రంగంలో ఉన్న అపారమైన అవకాశాలను, శక్తి సామర్థ్యాలను మరింత ప్రోత్సహించాలన్న ఉద్దేశంతోనే కేంద్ర ప్రభుత్వం ఈ రంగంలోని పారిశ్రామిక వేత్తలకు సత్వర అనుమతులతో పాటు ఇతర నిబంధనలను మరింత సులభతరం చేస్తున్నదని వెంకయ్యనాయుడు తెలిపారు. కరోనా నేపథ్యంలోనూ ఆవిష్కర్తలు, వివిధ సాంకేతికతలు, ఉత్పత్తులు పెరుగడమే ఇందుకు నిదర్శనమన్నారు. 2025 నాటికి 150 బిలియన్ డాలర్ల లక్ష్యంతో ముందుకెళ్తున్న భారత బయోటెక్ రంగం, దేశ ఆర్థిక ప్రగతిలో కీలక భూమిక పోషించేందుకు సిద్ధమవుతుందని చెప్పారు. వ్యవసాయంతో పాటు అనుబంధ రంగాలు ఎదుర్కొంటున్న సవాళ్ల విషయంలోనూ పరిష్కారాలు చూపించే సామర్థ్యం బయోటెక్నాలజీ రంగానికి ఉన్నదని ఉపరాష్ట్రపతి అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో కేంద్ర వైద్య, కుటుంబ సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ హర్షవర్ధన్, డీబీటీ కార్యదర్శి డాక్టర్ రేణు స్వరూప్, సీఐఐ డైరక్టర్ జనరల్ చంద్రజిత్ బెనర్జీ, బయోకాన్ చైర్‌పర్సన్ డాక్టర్ కిరణ్ మజుందార్ షా, ప్రపంచ ఆరోగ్య సంస్థ భారత ప్రతినిధి డాక్టర్ రోడెరికో హెచ్. ఆఫ్రిన్ తోపాటు పలువురు బయోటెక్ రంగ ప్రముఖులు, శాస్త్రవేత్తలు, నిపుణులు, వివిధ స్టార్టప్స్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# 84 వ వార్డు టీడీపీ అభ్యర్థికి మద్దతుగా పలువురు చేరిక




అనకాపల్లి ....జీవీఎంసీ ఎన్నికల్లో 84 వ వార్డు కార్పొరేటర్ గా తెలుగుదేశం పార్టీ తరపున పోటీ చేస్తున్న శ్రీమతి మాదం శెట్టి చిన్న తల్లి కి మద్దతుగా 30 మంది యువకులు శాసనమండలి సభ్యులు అనకాపల్లి పార్లమెంట్ నియోజకవర్గ అధ్యక్షులు బుద్ధ నాగ జగదీశ్వర రావు సమక్షంలో పార్టీ ఎన్నికల కార్యాలయంలో పట్టణ శాఖ అధ్యక్షులు డాక్టర్ నారాయణ రావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో నాగ జగదీష్ మాట్లాడుతూ కుప్పిలి జగన్ నాయకత్వంలో యువకులు తెలుగుదేశం పార్టీకి మద్దతుగా పని చేయడానికి ముందుకు వచ్చారని వారందరిని సాదరంగా ఆహ్వానించి నీకు అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తామని కష్టపడి తెలుగుదేశం పార్టీ అభ్యర్థిని గెలిపించి నట్లయితే ఉద్యోగావకాశాలు ఉపాధి అవకాశాలు పారిశ్రామిక కంపెనీల్లో తప్పక అవకాశాలు ఉంటాయని నాగ జగదీష్ తెలిపారు కాలేపు చందు వజ్రపు బాలాజీ నాయకత్వంలో 30 మంది యువకులు పార్టీలో చేరారు ఈ కార్యక్రమంలో బొలిశెట్టి శ్రీనివాసరావు కొణతాల వెంకటరావు కోట్ని రాంబాబు కోట్ని రామకృష్ణ తలారి ప్రసాద్ మాదం శెట్టి నీలబాబు నమ్మి రామారావు డొంక దుర్గ నాయుడు సబ్బవరపు సింహాచలం అయిత అప్పలనారాయణ తదితరులు పాల్గొన్నారు

# 90వ వార్డులో చుక్కా ప్రసాద్‌రెడ్డి ప్రచార హోరు





గోపాలపట్నం : గ్రేటర్ విశాఖ 90వ వార్డు వైఎస్సార్సీపీ అభ్యర్థి చుక్క ప్రసాదురెడి తన ప్రచారంలొ దూకుడు పెంచారు వార్డు పరిది సుసర్ల కాలనీలో గడప గడపకు తిరిగి తమ అమూల్యమైన ఓటును ఫ్యాన్ గుర్తు పై వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించ వలసినదిగా ఈ ప్రాంత ఓటర్లను అభ్యర్థించారు ఈ కార్యక్రమంలో చుక్క యామిని దొడ్డిసతీష్,యల్లపు వెంకటేశ్వరరావు, చిన్నారావు, రమణ, హరిబాబు, లక్ష్మీనారాయణ, అధిక సంఖ్యలో కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

## 29వవార్డులో టీడీపీ అభ్యర్థి బొట్ట పరదేశి యాదవ్ ఇంటింటి ప్రచారం



విశాఖపట్నం : 29 వ వార్డ్ టీడీపీ అభ్యర్థి బొట్ట పరదేశి యాదవ్ కార్యకర్తలతో కలిసి అంథొని నగర్, అంగడి దిబ్బ, కొలురి మెన్ష న్ తదితరులు ప్రాంతాలలో ఇంటి..ఇంటి కి వెళ్ళి ప్రచారం చేయడం జరిగినది. ప్రజలు బ్రహ్మరథం పతారు. వార్డ్ సమస్య ల పై స్పందిస్తూ నాకు అవకాశం ఇస్తే వార్డ్ ను 29 వ వార్డ్ ను స్మార్ట్ వార్డ్ గా తీరుస్తానని తెలియ జేశారు. వార్డ్ పై పూర్తి అవ గాహన వుండి, సమస్యల పరిష్కారం పై నాకు అవకాశం ఇస్తే వార్డ్ ని అభివృధి చేసి చుపిస్తా. సమస్యల పై ప్రతీ రోజూ అందు బాటులో ఉంది వార్డ్ సమస్యల పరిష్కారం కోసం కృషి చెస్తాను అని చెపారు. మా కార్యకర్త సహకారం తొ ఇంకా విస్తృత ప్రచారం చేయడం ద్వారా ముందుకి వెళతాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డ్ సీనియ కార్యకర్తలు, జోగ యెల్లాజి, సూరి బాబు, దుక్క మంగవేణీ, జోగ వెంకట రమణ, పొల్లిపల్లి కృష్ణ, పళ్ల మధు,ఒమ్మి శ్రీను రాయన బంగార రాజు, జోగ మూర్తి,మన్యల చిన్నమ్మలు, నరసియమ్మ, చందక లక్ష్మి,పైడి రాజు, బంగారరాజు, ఒమ్మి యెర్రాజి, ,పాసి అప్పా రావు, జోగ శ్రీకాంత్, సుబ్బ రావు, ఒమ్మి సాయి, బండి అప్పల రాజు, అచారి తదితరులు పాల్గొన్నారు.

## నిరాహారదీక్షకి సంఘీభావం



గాజువాక: విశాఖ ఉక్కును 100% ప్రవేటీ కరణ చేస్తామన్న కేంద్రప్రభుత్వ ప్రకటనకు వ్యతిరేకంగా విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ఆధ్వర్యంలో జరుగుతున్న రిలే నిరాహార దీక్షలలో భాగంగా బుధవారం 20వ రోజు కూర్చున్న వైజాగ్ స్టీల్ సిఓసిసిపి, సీఆర్జి విభాగ ఉద్యోగుల నుద్దేశించి తెలుగు దేశం రాష్ట్ర కార్యదర్శి తొట్టెంపూడి హర్షకుమార్ ప్రారంభ సంఘీభావ ప్రసంగంలో తెలుగు వారి గుండె చప్పుడు అయిన వైజాగ్ స్టీల్ ను ప్రభుత్వ రంగంలోనే కొనసాగించాలని, దీని కొరకు ముందుగా స్పందిచామని అలాగే పరిరక్షణ పోరాట కమిటీ చేపట్టే కార్యక్రమాలకు ఎల్లప్పుడూ మద్దతుగా వుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉక్కు ఉద్యోగులు, కార్మిక సంఘ నాయకులు తదితరులు హాజరయ్యారు.

## 3వ వార్డు టీడీపీ అభ్యర్థిని గంటా అప్పలకొండ ప్రచారం

భీమునిపట్నం: జీవిఎంసీ భీమిలి జోన్ 3వ వార్డు టీడీపీ అభ్యర్థిని గంటా అప్పలకొండ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్య దర్శి, భీమిలి డివిజన్ అధ్యక్షులు గంటా నూకరాజు స్థానిక పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలసి సముద్ర తీరంలో మత్స్యకారుల దగ్గరకు వెళ్లి తెలుగుదేశం పార్టీకి మద్దతు ఇవ్వాలని, మరింత సేవ చేసుకొనే యోగ్యం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కాసరపు నాగరాజు, కాసరపు ఎల్లాజి, వాడ మొదలు సత్యారావు, చింతపల్లి నూకరాజు, వాసుపల్లి వంశీ, రాజగిరి రమణ తదితరులు పాల్గొన్నారు.



*39 వార్డు టీడీపీ అభ్యర్థిగా బి.ఫారం జీవీఎంసీ జోన్ 3 కార్యాలయంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారి రాజశేఖర్‌కి అందజేస్తున్న వాసుపల్లి దానయ్య అలియాస్ దానేష్.*

## స్టీల్ ప్లాంట్ కు సొంత ఘనులు కేటాయించాలి



గాజువాక : విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణపై కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ ఉక్కు కార్మికులు గాజువాక నియోజకవర్గ పరిధిలోని స్టీల్ప్లాంట్ ప్రధాన ద్వారం వద్ద గత 18 రోజులుగా నిరాహారదీక్షలు చేపడుతున్నారు. విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట సమితి అద్వ్యర్యంలో సిఓసీసీపీ కార్మికులు మద్దతు పలుకుతూ బుధవారం సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వెనక్కు తీసుకొని, స్టీల్ ప్లాంట్ కు సొంత ఘనులు కేటాయించాలన్నారు.

వీరికి మద్దతుగా ఏఐటీ యూసీ జాతీయ ఉపాధ్యక్షుడు ఆదినారాయణ, బోసు బాబు, బోండా అప్పారావు, శ్రీను, సూర్య, బి.రామచంద్ర రాజు తదితరులు పాల్గొన్నారు.

## మూడో వార్డు వైసీపీ కార్పొరేటర్ అభ్యర్థి మైలపల్లి భారతి ఇంటెంటి ప్రచారం



భీమునిపట్నం : జీవీఎంసీ మూడో వార్డు వైసిపి కార్పొరేటర్ అభ్యర్థి మైలపల్లి భారతి షణ్ముఖ రావు యాత వీది లో ఇంటింటి ప్రచారం చేశారు.ముఖ్యమంత్రి వై స్ జగన్ మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన నవరత్నాలు మరియు సంక్షేమ పథకాలు,. అదే విధంగా పర్యాటక శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు చేసినటువంటి అభివృద్ధి కార్యక్రమాలు గురించి. వివరించారు.

తను కార్పొరేటర్గా గెలిచినట్లయితే నవ నిర్మాణాలతో భీమిలిని అభివృద్ధి పథంలో లోనికి తీసుకు వెళ్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయుకులు, కార్యకర్తలు, మహిళలు, యువతీ యువకులు పాల్గొన్నారు.

## నన్ను గెలిపిస్తే వార్డును అభివృద్ధి పథంలో నడిపిస్తా కాశం మాధవి

గోపాలపట్నం : జీవీఎంసీ 92 వ వార్డు టీడీపీ కార్పొరేటర్ అభ్యర్థి బుధవారం వార్డు పరిధి అయినటువంటి రజక కాలనీ శ్రీనుబాబు నగర్, బాపూజీ నగర్ తదితర ప్రాంతాలలొ పర్యటించి సైకిల్ గుర్తుపై ఓటు వేసి తనను అత్యధిక మెజారిటీతో గెలిపించవలసి నదిగా ఆ ప్రాంత ఓటర్లను అభ్యర్థించారు ఈ సందర్భంగా మాధవి మాట్లాడుతూ గత టీడీపీ ప్రభుత్వం ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిందని ఇకపై కూడా వార్డు లో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలంటే సైకిల్ గుర్తు పై ఓటు వేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో అభిమానులు పాల్గొన్నారు.

## దివీస్ యాజమాన్యం విద్యార్థులకు పౌష్టికాహార ప్యాకెట్లు పంపిణీ



భీమునిపట్నం : భీమిలి మండలం చిప్పాడ దివీస్ లెబొరేటరి యాజమాన్యం బుదవారం కొత్త మూ ల కుద్దు లో ఉన్న ఎం యు పి స్కూల్ విద్యార్థులకు పౌ ష్టి కాహార ప్యాకెట్లు పంపిణీ చేశారు. దివీస్ జీఎం వై.కోటేశ్వరరావు మాట్లాడుతూ 33 పని దినాలకు సంబంధించి రోజుకు 20 గ్రాములు చొప్పున పౌష్టికాహారం అందించామని అన్నారు.ఈ కార్యక్రమం లో ఎంఇఓ కె.ఎ.బాలామణీ మాట్లాడుతూ దివిస్ సంస్థ ఉన్నత విద్య కు అన్ని విధాల ప్రోత్సహం అందించి నందుకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మూలకుద్దు సర్పంచ్ కోటి, ధివిస్ సిఎస్ఆర్ మేనేజర్ డి.సురేష్ కుమార్, సిబ్బంది పి.మహేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

## మర్యాదపూర్వకంగా ఎంపీడీవోను కలిసిన దారెల సర్పంచ్ పాంగి పాండురంగస్వామి...



పాడేరు : ముంచింగిపుట్టు మండలం, దారెల పంచాయితీ సర్పంచ్ ముంచింగిపుట్టు మండల ఎంపీడీవో గారిని మర్యాదపూర్వకంగా కలిసి పంచాయితీలో నెలకొన్న సమస్యలను చర్చిం చారు. ముందుగా ఎన్ని గ్రామాలలో మంచినీరు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని, పంచాయితీలో వాటర్ ట్యాంకులు రీఫేర్స్ విపరీతంగా వున్నాయని, డింబుగూడ గ్రామంలో ఫానల్ బోర్డ్ కాలిపోయిందని , వెంటనే చర్యలు తీసుకోవాలని,అలాగే ఎన్.ఆర్.ఇ.జి.ఎస్ ద్వారా రోడ్లను(మట్టి, మెటల్, సీసీ రోడ్లు, ఇతర సమస్య లను ఎంపిడిఓ తో చర్చించారు. అన్ని సమస్యలు పరిష్కారమయ్యే విధంగా చర్యలు తీసుకుంటా మని ఎంపిడిఓ హామి ఇచ్చారని సర్పంచ్ గారు పాంగిపాండురంగస్వామి అన్నారుదారెల సర్పంచ్ వెంట వార్డ్ మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేటర్ అభ్యర్థుల తుది జాబితా విడుదల



విశాఖపట్నం : భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో బుధవారం సాయంత్రం బిజెపి జనసేన సంయుక్తంగా కార్పొరేటర్ అభ్యర్థుల తుది జాబితాను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పివిఎన్.మాధవ్, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు పి.విష్ణుకుమార్ రాజు, బీజేపీ జిల్లా ఇన్చార్జి కోడూరు లక్ష్మీనారాయణ, బీజేపీ విశాఖపట్నం పార్లమెంట్ జిల్లా అధ్యక్షులు రవీంద్ర మేడపాటి, జనసేన నాయకులు శివ శంకర్, యశస్విని, పంచకర్ల సందీప్, డాక్టర్ బొడ్డేపల్లి రఘు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ సమక్షంలో వైసీపీలో చేరిక

కొయ్యూరు : అరకు ఎంపి గొడ్డేటి మాధవి సమక్షంలో కొయ్యూరు మండలం డౌనూరులో 50 మంది వైసిపి తీర్థం పుచ్చుకున్నారు. తెలుగుదేశం పార్టీకి చెందిన మాజీ సర్పంచ్ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఆగూరు జోగిరాజు చేరారు.

## అభివృద్ధి చేస్తాం మరో అవకాశం ఇవ్వండి

### మళ్ల సురేంద్ర - కృష్ణకుమారి



అనకాపల్లి : గత టీడీపీ ప్రభుత్వ హాయంలో అభివృద్ధి చేసాం మరో అవకాశం ఇవ్వండి అంటూ తెలుగుదేశంపార్టీ అర్బన్ జిల్లా ఉపాధ్యక్షులు మళ్ల సురేంద్ర అన్నారు. స్థానిక సంతోషిమాత ఆలయం వద్ద 81 వ వార్డు తెలుగుదేశం అభ్యర్ది మళ్ల కృష్ణ కుమారి విజయం కోసం ఏర్పాటు చేసిన ఆత్మీయ సమా వేశంలో ఆయన పాల్గొని భావోద్వేగ ప్రసంగం ప్రచారం చేసారు. గత 25 ఏళ్లుగా సేవ, రంగంలో అనేక కార్యక్రమాలు నిర్వహించా మన్నారు. ఇప్పటు తన భార్యకు తెలుగుదేశం పార్టీ కార్పోరేటర్ స్థానం కేటాయించిందన్నారు. నేను చేస్తున్న సేవలకు అండగా ఉన్న తన భార్య కృష్ణకుమారిని సైకిల్ గుర్తుపై ఓటువేసి గెలిపిం చాలన్నారు. నింతరం ప్రజలలో ఉంటూ సేవా కార్యక్రమాలు అభివృద్ధి కార్యక్రమాలు చేపడతా మన్నారు. వారు అభి వృద్ధితో పాటు ప్రజలకు సేవలు అందిస్తామన్నారు.

వైసీపీ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక నినాదాలకు పాల్పడు తుంద న్నారు. వాటికి అడ్డుకట్ట వేయాలంటే తెలుగుదేశం పార్టీని గెలిపంచా లన్నారు. ఈ కార్యక్రమంలో శాసన మండలి సభ్యులు బుద్ద నాగజగదీష్, తెలుగుదేశంపార్టీ నాయకులు కొణతాల వెంకట రావు, 80 వవార్డు తెలుగు దేశంపార్టీ ఇన్‌చార్జ్ బిఎస్ఎంకె జోగినాయుడు ప్రసంఘించారు. వైసీపీ పాలనపై నిప్పులు చెరిగారు.

వార్డు నలుమూలల నుండి సుమారు 500 మంది ఈ సమావేశానికి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మళ్ల కృష్ణకుమారితోపాటు, పీలా శ్యామ్, రామకృష్ణ, మళ్ల శ్రీరాములు, శివ, తదితరులు పాల్గొన్నారు.

## అబ్దుల్ కలామ్ జాతీయ అవార్డు మదర్ చారిటబుల్ ట్రస్ట్‌ని వరిస్తుంది



సబ్బవరం : స్థానిక మదర్ చారిటబుల్ కార్యాలయంలో బుధవారం ప్రెస్ మీట్ జరిగింది. ఈ సందేశంలో చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షుడు డాక్టర్ వి.సత్య గంగరాజు మాట్లాడుతూ ప్రదీన్యత ఇండియా కాన్ఫెరెన్స్ బహుజన సాహిత్య అవార్డు నేషనల్ కమిటీ వారు అబ్దుల్ కలామ్ జాతీయ అవార్డు మదర్ చారిటబుల్ 5 సేవలను గుర్తించారు. ట్రస్ట్ అధ్యక్షునకు తెలిపా రన్నారు. ఈ అవార్డు ఈ నెల 14 తేదీన తిరుపతిలో బహుజన సాహిత్య అకాడమీ నేషనల్ అధ్యక్షుడు నల్లారి రామకృష్ణ చేతుల మారగా ట్రస్ట్ అధ్యక్షుడు వి.సత్యాగంగరాజు కి ఇస్తు్న్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ డైరెక్టర్స్ సిహెచ్. సూర్య నారాయణ, శ్రీనివాసరావు, చైతన్య, విలియమ్, తారకేశ్వరి, కృష్ణ పాల్గొన్నారు.

# విజయభాను సంపాదకీయం

## విద్యాబోధన కీలకమైనదిగా...

రాజకీయ ఆర్థికరంగంలో కాకలు తీరిన పీవీ నరసింహారావుకు సామాజిక పరివర్తనపై కూడా స్పష్టమైన అవగాహన ఉన్నదనడానికి ఆయన అధికార యంత్రాంగంలో తీసుకున్న చర్యలను ఉదాహరణగా చెప్పవచ్చు. మహిళా సమానత్వం సాధించడానికి విద్యాబోధన కీలకమైనదిగా ఆయన భావించారు. 'మహిళల కోసం సంస్కరణలు, భవిష్యత్ అవకాశాలు' అనే అంశంపై న్యూఢిల్లీలో 1991 ఆగస్టు 21వ తేదీన జరిగిన సదస్సులో ఇచ్చిన ప్రారంభోపన్యాసంలో- విద్యారంగంలో వివక్షను రూపుమాపితే, మిగతా సమస్యలు చాలా వరకు పరిష్కారమవుతాయని ఆయన వివరించారు. మహిళల ప్రయోజనాల పరిరక్షణకు తగిన శాసనం కూడా చేయాలని ఆయన అన్నారు. చట్టం కూడా తోడైతే, విద్యావంతులైన మహిళలు తమ హక్కుల కోసం తామే పోరాడుతారని ఆయన అభిప్రాయపడ్డారు. మహిళల పట్ల వివక్ష పోవాలంటే సమాజంలో పరివర్తన రావాలని కూడా ఆయన బోధించారు.

నేను కొంతకాలం మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రిగా ఉన్నాను. అనేక అంశాలు క్రోడీకరించి మానవ వనరుల అభివృద్ధి శాఖను నిర్మించవలసి వచ్చింది. ఇది ఆయా శాఖల కార్యదర్శులను ఒకచోట చేర్చడం కాదు, మానవ వనరులకు సంబంధించిన అనేక అంశాలను ఒక సమ్యగ్దృష్టితో చూడటం. ఒక టీచర్ ఒక విద్యార్థిని పాఠశాలకు తీసుకుపోవాలని భావిస్తుంది. ఆ విద్యార్థి అనారోగ్యం తో ఉన్నాడు కనుక, తల్లి పంపనంటుంది. 'అనారోగ్యం వైద్యశాఖకు సంబంధించినది, నాది విద్యా శాఖ. అందువల్ల విద్యార్థిని తీసుకుపోతాన'ని టీచర్ అంటుంది. టీచర్‌కు ఆరోగ్యంతో సంబంధం లేదు. కానీ, తల్లి తమ బిడ్డ ఆరోగ్యాన్ని, చదువును అన్నింటినీ పట్టించుకుంటుంది. మానవ వనరుల అభివృద్ధి శాఖ ఒక తల్లి మాదిరిగా అన్ని అంశాలను పట్టించుకోవాలనేది రాజీవ్ జీ ఆలోచన.

కుమారుడు కావొచ్చు, కుమార్తె కావొచ్చు, ఒక శిశువుకు సంబంధించిన అన్ని అంశాలను పట్టించుకోవాల్సిందే. కుమారుడైతే బడికి పంపడం, కుమార్తెను బడికి వద్దనడం సరికాదు. అందువల్లనే బాలికా విద్యకు సంబంధించి ప్రత్యేక కృషి జరుపాలని నూతన విద్యా విధానం సూచిస్తుంది. మొదట విద్యారంగంలో వివక్ష తొలగాలి. విద్యారంగంలో వివక్షను నిర్మూలించినట్లయితే ఇప్పుడు మహిళలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలు రూపుమాసిపోతాయని నాకు అనిపిస్తున్నది. అన్ని సమస్యలు మటుమాయమైపోతాయని నేననడం లేదు. కొన్ని నిబిడీకృతమైన సమస్యలుంటాయి. కానీ, మానవులతో సాధ్యమైనన్ని సమస్యలు పరిష్కరించవచ్చు. కొందరు తల్లిదండ్రులు కొడుకును బడికి పంపుతారు తప్ప, కుమార్తెను పంపరు. ఈ భావజాలం ప్రజల మనసులో నాటుకుపోయి ఉన్నది. మహిళా సమస్యల పరిష్కారానికి కృషిచేస్తున్నవారు తల్లిదండ్రుల్లో పరివర్తన తీసుకురావడానికి ప్రయత్నించాలి.

మహిళలు విద్యావంతులైతే, వారి రక్షణకు చట్టం కూడా చేసినట్లయితే, ఇక వారి హక్కుల కోసం వారే పోరాడుతారు. వారి హక్కుల కోసం వారు కాకుండా, మరెవ్వరు పోరాడుతారు? వారు పోరాడకుండా ఉండటం మంచిది కాదు. ఈ పోరాటం ఎంతోకాలం సాగదు. కొంతకాలానికి మగవారు కూడా దిగి వస్తారు. విద్యావంతులైన మహిళలు తమ సమస్యలను పరిష్కరించుకుంటారు. ఇప్పటికీ సమాజంలో అనేక మూఢ నమ్మకాలు పేరుకుపోయి ఉన్నాయి. సతీసహగమనం వంటి దురాచారాలు పాత కాలానికి సంబంధించినవి ఇంకా ఉన్నాయి. మహిళలు అయిష్టంగానే వీటికి బలవుతున్నారు. ఈ దురాచారం అమలులో ఉన్న ప్రాంతం గురించి నేను వివరాలు సేకరించాను. ఈ హీనమైన దురాచారాన్ని వారు గౌరవనీయమైనదిగా భావిస్తున్నారు. ఈ దురవగాహన ఉన్నంతకాలం స్త్రీల పట్ల ఈ దురాచారం కొనసాగుతూనే ఉంటుంది. దేవదాసీ విధానం మరో దురాచారం. దేవుడు కను క మాట్లాడగలిగితే మనం చేస్తున్న పనులకు తీవ్ర నిరసన వ్యక్తం చేసేవాడు. మనలాగా మరే సమాజం ఇంతగా దేవుడిని వాడుకొని ఉండదు. దేవుడిని అత్యంత దోపిడి చేస్తున్న వాడు మానవుడే.

రాజకీయాల్లో ఏమీ జరుగుతున్నదనేది చూస్తూనే ఉన్నాం. మూఢనమ్మకాలు మనుషుల్లో గాఢంగా నాటుకుపోయి ఉన్నాయి. మనిషికి మతం అనేది అవసరమే కానీ, మతం పేర అనేక నమ్మకాలు ఎంతో నష్టం చేస్తున్నాయి.

# నామినేషన్లు ఉపసంహరణ

భీమునిపట్నం : జివిఎంసి భీమునిపట్నం జోన్ పరిధిలో గల 4వార్డులలో పోటీ చేయుటకు నామినేషన్లు వేసిన వారిలో బుదవారం పద మూడు మంది అభ్యర్థులు ఉపసంహరించుకున్నట్లు రిటర్నింగ్ అధికారి కె.త్రినాధస్వామి చెప్పారు.

ఒకటవ వార్డ్ కు సంబంధించి ఉరిమిటి శరణ్య(టిడిపి), అక్కరమాని జయ లక్ష్మీ (వైఎస్ ఆర్ పార్టీ),అక్కరమాని రాధిక(వైఎస్ ఆర్ పార్టీ) ,రెండోవార్డు కు సంబంధించి కొండ్రు రవణమ్మ, (టిడిపి) నాలుగోవ వార్డుకి సంబంధించి గరికిన ఎల్లయ్య (టిడిపి), గారికిన సుధ (టిడిపి),లు ఉపసంహ రించుకున్నట్లు తెలిపారు. రెండు రోజుల లో మొత్తం పద మూడు మంది పోటీ నుండి ఉపసంహరణ చేసుకోగా 4వార్డులలో మొత్తం పదిహేడు మంది పోటీలో ఉన్నారు.

## 53వవార్డు కార్పొరేటర్ అభ్యర్థి నీరుకొండ దివాకర్ పర్యటన



విశాఖపట్నం : ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం రామాలయం వీధి (శివ నగర్ ) ఎఫ్‌సిఐ కాలనీ లో 53 వ వార్డు కార్పొరేటర్ అభ్యర్థి అయిన నీరుకొండ దివాకర్ స్థానిక ప్రజలను కలిసి వార్డు సమస్య లు తెలుసుకుని, వాటి పరిష్కారం దిశగా కృషి చేస్తానని హామీ ఇస్తూ జనసేన సిద్ధాంతాలను ప్రజలకు తెలియచేస్తూ ఇంటింటి ప్రచారం చేయటం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా విశాఖ ఉత్తర నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే అయినటువంటి విష్ణు కుమార్ రాజు పాల్గొన్నారు, అలాగే పెద్దఎత్తున బిజెపి నాయకులు జనసైనికులు వీర మహిళలు పాల్గొనటం జరిగినది.

## తుని ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రెస్ క్లబ్ నూతన ఉపాధ్యక్షుడుగా పోతుల జోగేష్



అన్నవరం/తుని : తూర్పుగోదావరి జిల్లా ది.తుని ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం ఏకగ్రీవముగా ఎన్నికైంది.గౌరవ అధ్యక్షులుగా రెడ్డి చిట్టిబాబు, మోటూరి.నాగేశ్వరరావు,అధ్యక్షుడుగా కంతం. అప్పారావు,ఉపాధ్యక్షులుగా పోతుల.జోగేష్(సాక్షి రిపోర్టర్), కంకిపాటి.నానాజీ,ప్రదాన కార్యదర్శి గా వాసా.ధర్మరాజు, కోశాధికారి గా ప్రకాష్ ఎన్నికైనారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కార్యవర్గమును తుని నియోజకవర్గం ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ దాడిశెట్టి.రాజా అభినందించారు.

అదేవిధంగా....

నూతన కార్య వర్గానికి బేసిక్ మెడికల్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ తరపున రాష్ట్ర సంఘ ఉపాధ్యక్షుడు పదిలం.బెన్నబాబు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

## ఈ నెల 5న రాష్ట్ర విద్యాసంస్థలు బంద్ ను జయప్రదం చేయండి - ఎస్ఎఫ్ఐ



అన్నవరం : తూర్పుగోదావరి జిల్లా శంఖవరం మండలంలోని పలు విద్యాసంస్థల్లో ప్రచారం చేస్తూ అన్నవరం స్థానిక సత్యదేవా జూనియర్ కళాశాల ఆవరణంలో 5వ తేదీన రాష్ట్ర బంద్ పోస్టర్ ను బుధవారం ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షుడు ఐ.దేవి శ్రీ ప్రసాద్ మాట్లాడుతూ విశాఖ ఉక్కు కర్మాగారం ప్రైవేటీకరణ చర్యలను విరమించుకోవాలని కేంద్రాన్ని ప్రభుత్వంను కోరారు.తక్షణమే కేంద్రం ఈ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని వారు డిమాండ్ చేశారు. విశాఖ ఉక్కు-ఆంధ్రుల హక్కు'నినాదంతో తెలుగు ప్రజలు సుదీర్ఘ పోరాటం చేశారని చెప్పారు.అదేవిధంగా 32మంది తమ ప్రాణాలు అర్పించారని,ఆ పోరాటం స్ఫూర్తితో వారి అడుగజాడల్లో నడిచి,ఆంధ్ర ప్రజల హక్కుగా ఉన్న విశాఖ ఉక్కు కర్మాగారం కోసం వెనక్కి తగ్గకుండా పోరాడతామని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి బి.శివరాజు, పి.శివమాధవ్, జి.శ్యామ్ చంద్ర, వి.చిట్టిబాబు, షేక్.ఇమామ్ షా విద్యార్థులు పాల్గొన్నారు.

## డోర్ డెలివరీ పథకం అమల్లో నిర్లక్ష్యంపై ఫిర్యాదు

మాకవరపాలెం : రేషన్ డోర్ డెలివరీ పథకం అమల్లో నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారని మాకవరపాలెం మండలం జెడ్.గంగవరం శివారు దుంగలవానిపాలెం గ్రామానికి చెందిన పైల వెంకటరమణ తహశీల్దార్‌కు ఫిర్యాదు చేశారు. ఆయన మాట్లాడుతూ గ్రామంలో ఇంటింటికి అందించాల్సిన రేషన్ బియ్యం పంపిణీలో ఎండివి ఆపరేటర్ పూర్తిగా నిర్లక్ష్యంగా వ్యవ హరిస్తూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుల ఇంటి దగ్గర వాహనం ఉంచి అక్కడకు రమ్మంటున్నారన్నారు. ఈ విష యమై వీఆర్వోకి ఫిర్యాదు చేసినా స్పందించలేదన్నారు.

## సమయం

### సత్పురుషులు

తమ పనులను కూడా విడిచి
పరుల కార్యములను చేయువారు సత్పురుషులు
తమకు కార్యభంగము కలుగక
పరుల కార్యములను చేయువారు మధ్యములు
తమ కార్యముల కొరకు
పరుల కార్యములను భంగం చేయువారు రాక్షసులు
తమకు ఏ ప్రయోజనం లేకున్నా
పరుల కార్యములను భంగం చేయువారు నామరహితులు
పుట్టలోని చెదవలె నిరర్థకులు
అతి పవిత్రము, నశ్వేరము, దుర్లభము
మానవ జన్మకు సార్థకము, దివ్యత్వము
చేకూర్చుకొనుటయే మన కర్తవ్యము

...కవితా రచన
సి.ప్రతాప్


## పంచాంగం

మాసం : మాఘు; తిథి : షష్ఠి రా.2.08; విశాఖ తె.4.00; వ.ఉ.10.54ల 12.28.

గురువారం 04-03-2021

a మేషం : మీ వాగ్ధాటి, నిజాయితీలు ఎదుటివారిని ఆకట్టు కుంటాయి. స్త్రీల ఆరోగ్యంలో మెళకువ అవసరం. ఆత్మీయులకు విలువైన కాను కలు అందజేస్తారు. ఉద్యోగస్తులు విశ్రాంతికై చేయు యత్నాలు అనుకూలిస్తాయి. ద్విచక్ర వాహనంపై దూర ప్రయాణాలు మంచిది కాదు. b **వృషభం** :బంధు మిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. మీ శ్రీమతి సలహా పాటించడం వల్ల ప్రయోజనం ఉంటుంది. దీర్ఘకాలికంగా ఆగిపోయిన ధనం చేతికి వస్తుంది. లక్ష్య సాధనపై దృష్టి పెట్టడానికి సరైన సమయం. స్థిరాస్తుల అభివృద్ధి, కొనుగోలు యత్నాల విషయాలలో పునరాలోచన అవసరం. C **మిథునం** :ఆర్థిక పరిస్థితి నిరాశ పరుస్తుంది. వృత్తి, వ్యాపారాలు సజావుగా సాగుతాయి. దీర్ఘకాలిక రుణాలు తీరుస్తారు. బంధు మిత్రుల నుంచి విమర్శలు ఎదుర్కొంటారు. ఫైనాన్సు, చిట్‌ఫండ్ రంగాల వారికి ఖాతాదారుల నుంచి ఒత్తిడి, చికాకులు ఎదుర్కొంటారు. స్త్రీలు షాపింగ్ వ్యవహారాల్లో అపరిచిత వ్యక్తుల పట్ల మెళకువ అవసరం. d **కర్కాటకం** : ఆర్థిక వ్యవహారాలు నిరుత్సాహకరంగా ఉంటాయి. రాజకీయ కళా రంగాల వారికి విదేశీ పర్యటనలు అనుకూలిస్తాయి. ప్రముఖుల కలయికతో ఒక వ్యవహారం సానుకూలం అవుతుంది. కాంట్రాక్టులు దక్కుతాయి. మీ సంతానంతో ఉల్లాసంగా గడుపుతారు. నిరుద్యోగలకు ఇంటర్వ్యూలలో మెళుకవ అవసరం. ఖర్చులు అధికమవుతాయి. e **సింహం** :ఆత్మీయుల మధ్య కానుకలు పరస్పరం ఇచ్చిపుచ్చుకుంటారు. నూతన వ్యాపారాలలో గణనీయమైన పురోభివృద్ధి సాధిస్తారు. అవగాహన లేని విషయాలకు దూరంగా ఉంటే మంచిది. దంపతుల మధ్య కొత్తకొత్త విషయాలు చర్చకు వస్తాయి. ఖర్చులు అధికం అయినా ప్రయోజనకంగా ఉంటాయి. స్త్రీలకు పరిచయాలు, వ్యాపకాలు అధికమవుతాయి. f **కన్య** : వ్యాపారాల్లో గణనీయమైన పురోభివృద్ధి సాధిస్తారు. నిరుద్యోగులు ఇంటర్వ్యూల్లో రాణిస్తారు. మీ శ్రమకు తగిన గుర్తింపు, ప్రతిఫలం లభిస్తాయి. మీ మాటకు ఇంటా బయటా ఆదరణ పెరుగుతుంది. చేపట్టిన పనుల్లో స్వల్ప ఆటంకాలు ఎదుర్కొంటారు. మీ వాహనం ఇతరులకిచ్చి ఇబ్బందులెదుర్కొంటారు. g **తుల** : ఆర్థిక లావాదేవీలు, కుటుంబ సమస్యలు చక్కగా పరిష్కరిస్తారు. ప్రముఖుల కలయిక ఆశించిన ప్రయోజనం ఉంటుంది. నూతన పరిచయాలు, సంబంధ బాంధవ్యాలు మీ పురోభివృద్ధికి ఎంతగానో సహకరిస్తాయి. వృత్తి వ్యాపారాలలో ఆటంకాలను అధికమిస్తారు. స్త్రీలకు ఆరోగ్యంలో మెళకువ అవసరం. నిరుద్యోగులకు అశాజనకం. h **వృశ్చికం** :స్త్రీలు పని దృష్ట్యా ఒత్తిడి, చికాకులకు ఎదుర్కొంటారు. ఏ విషయంపై అయినా స్పందించే ముందు పరిణామాలు ఎలా ఉంటాయో మరొక్కసారి ఆలోచించండి. చేతి వృత్తుల వారికి సదావకాశాలు లభిస్తాయి. ప్రేమికులకు పెద్దల నుంచి ప్రోత్సాహం, సన్ని హితుల సహకారం ఉంటాయి. నిరుద్యోగులు నిరాశ, నిస్పృహలకు లోన వుతారు. i **ధనుస్సు** :ఆర్థిక వ్యవహారాలు, నూతన పెట్టుబడులకు సంబంధించి స్పష్టమైన నిర్ణయానికి వస్తారు. నిరుద్యోగులకు మధ్యవర్తుల పట్ల అప్రమత్తత అవసరం. స్త్రీలు, గృహోపకరణాలకు కావలసిన వస్తువులను కొనుగోలు చేస్తారు. దూర ప్రయాణాలలో కొత్త పరిచయాలు ఏర్పడతాయి. మీ మనసుకు ఊరట, ఉల్లాసం కలిగించే సంఘటనలు జరుగుతాయి. j **మకరం** : మిత్రులకు పెద్ద మొత్తంలో ధన సహాయం చేసేటపుడు పునరాలోచన అవసరం. మిత్రులకు పెద్ద మొత్తంలో ధన సహాయం చేసేటపుడు పునరాలోచన అవసరం. మనసులో భయాందోళనలూ అనుమానాలూ ఉన్నా, ధాంభికం ప్రదర్శించి పనులు సాఫీగా పూర్తి చేస్తారు. మీ అభిప్రాయాలకు తగిన వ్యక్తితో పరిచయాలేర్పడతాయి. స్వయంకృషితో వ్యాపారాలలో బాగా రాణిస్తారు. మీ సంతానంతో ఉల్లాసంగా గడుపుతారు. k **కుంభం** : కుటుంబీకులతో కలిసి నూతన ప్రదేశాలను సందర్శిస్తారు. మిత్రుల, సహోదరుల సాయంతో మీ పనులు సులువుగా పూర్తి చేయ గలుగుతారు. వృత్తి కళా రంగాలలో మీ ప్రాధాన్యత అధికమవుతుంది. అనుకోని మార్పులు ఏర్పడటంతో రోజువారీ మీ కార్యక్రమాలు సకాలంలో జరుగక అసహనం పెరుగుతుంది. హోటల్, క్యాటరింగ్ వ్యాపారులకు లాభం చేకూరుతుంది. L **మీనం** : ఇంటా బయటా కూడా తలపెట్టుకున్న పనులకు ఆటంకాలు తప్పక పోవచ్చు. ప్రచారసాధనాలు, రవాణా రంగాల్లో మీ పెట్టుబడులు సత్ఫలితాల నిస్తాయి. విహార స్థలాలు, దేవాలయాలను సందర్శిస్తారు. స్థిరచరాస్తుల అభివృద్ధికి ప్రణాలికలు సిద్ధం చేస్తారు. ప్రత్యర్థులు ఎత్తులు తెలిసేదాకా మీ నిర్ణయాలను వెల్లడించక పోవడం శ్రేయస్కరం.వ్యాపారాల అభివృద్ధికి చేపట్టిన పథకాలు, ప్రణాళికలు సత్ఫలితాలను ఇస్తాయి,

# పురాణాలలో స్త్రీ పురుష అంతర్భేద కధలు



భారతదేశంలో స్త్రీల పట్ల వివక్ష చూపిస్తారని ఒక అపవాదు ఉంది. కానీ మీరు చరిత్ర ని తిరగేస్తే ఇది నిజం కాదని స్పష్టమవుతుంది. పురాణాలలో ఈ సంప్రదాయానికి వ్యతిరేక ఉదాహరణలు బోలెడు కనిపిస్తాయి. అనేక సందర్భాలలో స్త్రీ పురుష తత్వాల మధ్య విభజన రేఖ అస్పష్టం గా ఉండటం మీకు కనపడుతుంది..పురాతన కవులు, రచయితలు ఈ స్త్రీ పురుష వివక్ష ని ధైర్యంగా తరచి చూసి ఒక్కోసారి మార్చడానికి కూడా ప్రయత్నించారు. మీ కర్మానుసారం మీరు ఆడ, మగ గానో, జంతువుగానో లేదా చెట్టుగానో పుడతారు. ఎలా పుట్టినా మృత్యు సమయం లో ఆత్మ జీర్ణ వస్త్రాన్ని విడిచిపెట్టినట్లు ఈ శరీరాన్ని వదిలి వెళ్ళిపోతుంది. అందుకే ఆత్మ స్త్రీ లేదా పురుష లింగం కాదు. ఇప్పుడు మనం హిందూ పురాణాలలో లింగ వివక్ష కి అందని కథలు చూద్దాము. ఈ కథలలో మగవారు ఆడవారి పాత్ర పోషించడానికి సిద్ధపడ్డ సంఘటనలు,మగవారు గా బ్రతికిన ఆడవారు,ఇంకా ఆడా మగా ఒకటే అని నిరూపించే కథలని చూద్దాము. ఇవి చదివి మీ భావాలని, కామెంట్లని దిగువ తెలియ చెయ్యడానికి సంకోచించకండి.

**అర్ధనారీశ్వరుడు:** అర్ధనారీశ్వర శబ్దానికి సగం స్త్రీ సగం పురుష తత్వం కలిగిన భగవంతుడని అర్థం. మహా శివుడు మరియు ఆయన దేవేరి పార్వతి యొక్క ఏక రూపం ఈ అర్ధనారీశ్వరం. ఈ రూపం పురుష స్త్రీ తత్వాల ఏకీకరణకి ప్రతీక. ఒకళ్ళు లేకుండా ఇంకొకళ్ళు లేరూని, ఒకళ్ళు ఇంకొకళ్ళ కంటే ఎక్కువ కాదు అనీ, మరియు తనలో ఈ రెండు లక్షణాలనీ ఉంచుకున్నవాడే పరిపూర్ణ జీవితం గడపవచ్చనీ ఈ రూపం మనకి తెలియచేస్తుంది.

మోహిని శ్రీ మహా విష్ణువు అవతారం గా మోహినీ అవతారం మనకి హిందూ పురాణాలలో చాలా చోట్ల కనిపిస్తుంది. ఈ రూపాన్ని గురించి మూడు ముఖ్య కథలు చెప్తారు. మొదటిది సాగర మధనం తరువాత అమృతానికి సంబంధించిన తగవు తీర్చడానికి వచ్చిన రూపం. శ్రీ మహా విష్ణువు అందమైన మోహినీ రూపం ధరించి తెలివిగా అమృతాన్ని దేవతలకి మాత్రం పంచుతాడు. రెండోది పరమేశ్వరుణ్ణి భస్మాసురుడు అనే రాక్షసుడి బారి నుండీ కాపాడిన మోహినీ అవతారం.ఈ మనోహరమైన మోహినీ అవతారం భస్మాసురుడు తననను తాను అంతం చేసుకు నేటట్లు చేసింది. మనోహరమైన మోహినిని పరమేశ్వరుడు మోహించడం వల్ల అయ్యప్ప జననమయ్యింది. అయ్యప్ప దక్షిణ భారతం లో ప్రసిద్ధి చెందిన భగవత్ స్వరూపం. ఇంక మూడోది మహా భారతంలో. అర్జునుడి కొడుకైన అరవనుణ్ణి యుద్ధం లో పాండవుల విజయం కోసం బలి ఇవ్వ వలసి వస్తుంది.కానీ అరవణుడికి చనిపోయే ముందు వైవాహిక సుఖాలని అనుభవించాలని కోరిక ఉంటుంది.కానీ చావు రాసి పెట్టి ఉన్న ఈ మనిషి ని పెళ్ళాడేందుకు ఏ స్త్రీ ముందుకురాకపోయేసరికి శ్రీ కృష్ణుడే మోహిని గా మారి అరవనుణ్ణి పెళ్ళాడి అతను చనిపోయాకా దఃఖిస్తాడు.

శిఖండి ద్రుపద మహారాజుకి కుమార్తె గా పుట్టిన శిఖండి ని మగ పిల్లవాడిలాగ పెంచుతారు. కొన్ని కథల ప్రకారం శిఖండి కి అమ్మాయినిచ్చి పెళ్ళి చేసారుట కూడా. శిఖండి తన స్త్రీ తత్వాన్ని

## సంకీర్తన

తాను వైవాహిక జీవితం గడపడానికీ , భీష్ముడిని చంపటానికీ ఒక యక్షునికిచ్చినట్లు కూడా కొన్ని కథలు ప్రచారం లో ఉన్నాయి. చాలా కథల ద్వారా శిఖండి ఆడా ఉభయ లింగం అని తెలుస్తుంది. బృహన్నల తనని తిరస్కరించాడన్న కోపం తో ఊర్వశి అర్జునుడిని ఒక సంవత్సరం స్త్రీగా మారతాడని శపిస్తుంది.కానీ ఈ శాపం అజ్ఞాతవాసం ఆఖరి సంవత్సరం లో విరాట మహారాజు కొలువులో బృహన్నల అనే స్త్రీలా ఉండటానికి ఒక వరంలా పనికొచ్చింది. కానీ కొంతమంది ఆ శాపం వల్ల అర్జునుడు స్త్రీగా కాకుండా నపుంసకుడిగా మారాడని కూడా అంటారు.

సుద్యుమ్న/ఇల పరమశివుడి తోట లోకి అనుమతి లేకుండా పొరపాటున ప్రవేశించడం వల్ల తన జీవితం లో సగ భాగం స్త్రీగా మారతాడని మగవాడిగా పుట్టిన సుద్యుమ్నుడికి శాపం వచ్చింది. అతను ప్రతీ నెలా తన తత్వాన్ని(లింగాన్ని) మార్చుకుంటుండేవాడు. అతని స్త్రీ స్వరూపాన్ని ఇల గా వ్యవహరిస్తారు.

### మాతృభూమి ఫౌండేషన్ ఆధ్వర్యంలో

# సర్పంచ్, ఉప సర్పంచ్‌లకు చిరు సత్కారం



భీమునిపట్నం: ఆనంద పురం మండలం వెల్లంకి గ్రామం లో నూతనంగా ఎన్ను కోబడిన సర్పంచ్, ఉప సర్పంచ్ మరియు వార్డ్ నంబ ర్లకు మాతృభూమి ఫౌండే షన్ ఆధ్వర్యంలో చిరు సత్క రించి అభినందించారు. ఈ కార్య క్రమంలో వెల్లంకి గ్రామ సర్పంచ లక్ష్మణ్‌రావు ఉప సర్పంచ్ కంచరాపు శ్రీనివాస రావు వార్డ్ నెంబర్ రమేష్ ని సత్కరించారు. ఉప సర్పంచ్ కంచారాపు శ్రీనివాస రావు మాట్లాడుతూ జరిగిన ఎన్నికల్లో మమ్మల్ని నమ్మి ఎన్నుకున్నందుకు వెల్లంకి గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేస్తూ.గ్రామానికి ఇంకా ఎన్నో సేవలు అందిస్తామని వెల్లడించారు. మాతృభూమి ఫౌండేషన్ ఎంతో ఆదర్శంగా నిలుస్తూ ప్రతి ఒక్కరికి సాయం చేయాలనే దృఢ సంకల్పంతో ఈ రోజు యువత అంతా కలిసి ఇలాంటి మంచి కార్యక్రమాలు ఇంకా చేయాలని వారికి మా సహకారం ఎప్పుడూ ఉంటుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మాతృభూమి పౌండేషన్ రాష్ట్ర అధ్యక్షులు కొర్రయి తేజ ఆశిష్ విశాఖ జిల్లా అధ్యక్షులు నమ్మి రమేష్,సాయి రాజు, ఫౌండేషన్ సభ్యులు వెంకటరావు, సురేష్, దుర్గారావు, జీవన్, ప్రదీప్, మణికంఠ, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# పెరిగిన గ్యాస్ ధరలు తక్షణమే తగ్గించాలి




అరకులోయ : కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పెంచిన పెట్రోల్ గ్యాస్ నిత్యావసర సరుకుల ధరలు తా క్షణమే తగ్గించాలని బుధవారం అరకులోయ టౌన్షిప్ లో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి పి.శాంతకుమారి. స్థానిక తాసిల్దార్ కార్యాలయం నుండి మండల పరిషత్ కార్యాలయం వరకు ఆ పార్టీ నాయకులతో ర్యాలీ నిర్వ హించారు. ఇప్పటికే గిరిజన కూలి పనులు లేక ఆర్థిక ఇబ్బం దులతో తమరు తున్న నేప థ్యంలో ఆర్థిక ఇబ్బం దులతో జీవనం గడుపు తుంటే ఆకాశం అంటే ఎలా నిత్యా వసర సరుకులకు ఒక్కసారే రేట్లు పెంచడం సరి కాదని ఇటువంటి ప్రభు త్వానికి రాబోయే రోజుల్లో బుద్ధి చెప్పాలని ఈ సంద ర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వారపు సంతల్లో పెరిగిన చింతపండు ధరలు





అనంతగిరి : అనంతగిరి మండలంలో అనంతగిరి, దముకు, కాశీపట్నం, మరియు గుమ్మకొట గ్రామాలలో సంతలు జరుగుతాయి. బుధ వారం కాశీపట్నం వారపు సంతలో చింతపండు ధర పెరిగిందని.గిరిజనులు సంతోషం వ్యక్తం చేస్తూ గత ఏడాది కరోనా మహమ్మారి వలన పెద్దగా ధర లేదు లాక్ డౌన్ వలన చింతపండు ను ఎటూ తీసుకు వెళ్లలేని పరిస్థితి అయిందని వారపు సంతలు లేకపోవడంతో చింతపండు అమ్మడానికి వీలు కాలేదు.కానీ కరోనా నుండి కొంత కోలుకొని అన్ని రకాల కార్యక్రమాలు ముందుకునడుస్తున్నందున ఈ ఏడాది వారపు సంతల్లో చింతపండు అమ్ముకోవడానికి వీలు పడింది.దీంతో చింతపండు ధర కావిడికి 1000 నుండి 2000.రూపాయల ధర బాగా రావడంతో గిరిజనరైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

# సిరివాడ రైతుల అవగాహన సదస్సు

### రైతు భరోసా కేంద్రం నందు ఆత్మ మరియు ఎన్ఎఐపిల ఆధ్వర్యంలో ఉచిత పశు వైద్య శిబిరము






పెద్దాపురం : పెద్దాపురం మండలం, సిరివాడ గ్రామంలో గల రైతు భరోసా కేంద్రం నందు బుధవారం ఆత్మ మరియు ఎన్ఎ ఐపి వార్ల ఆధ్వర్యంలో ఉచిత పశు వైద్య శిబిరము మరియు గుడివాడ మరియు సిరివాడ రైతుల అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ యొక్క రైతుల అవగాహన సదస్సుకు డి.ఎల్.డి.ఎ. ఇ.ఒ. డా.ఆర్.వెంకటేశ్వరరావు, ఆర్ఎహెటెసి అసిస్టెంట్ డైరెక్టర్ పి.వి.వరప్రసాద్ గారు, ఏరియా ప్రభుత్వ పశువైద్యశాల అసిస్టెంట్ డైరెక్టర్ డా. వై.శ్రీనివాసరావు, పశువైద్యులు డాక్టర్ చిక్కం బాల చంద్రయోగేశ్వర్ హాజరై కృత్రిమ గర్భదారణ ద్వారా మేలు జాతి పశువుల అభివృద్ధి, ఏడాదికి ఒక దూడ యాజమాన్య పద్ధతులు, అధిక పాల దిగుబడికి పశుగ్రాసాలు, చూడి పశువుల సంరక్షణ వంటి విషయములపై రైతులకు అవగాహన కల్పించుట జరిగింది. ఈ పశువైద్యశిబిరాన్ని సిరివాడ గ్రామ సర్పంచి ఇనకొండ కృష్ణకుమారి వీరవిష్ణు చక్రం ప్రారంభించి గుడివాడ మరియు సిరివాడ గ్రామాల పరిధిలో గల 150 పశువులకు వైద్య పరీక్షలు అనగా దూడలకు ఏటిక మందులు, చూడి పరీక్షలు, చూడి కట్టని పశువులను పరీక్షించి వాటికి సరియైన చికిత్స అందించి ఉచితంగా మందుల పంపిణీ చేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో....

గుడివాడ ఉపసర్పంచ్ శ్రీమతి రేలంగి వరలక్ష్మి అప్పారావు గారు, కాంద్రకోట పశువైద్యులు డా? తోట నవీన్ గారు, ఆర్.బి.పట్నం పశువైద్యులు డా? కె.రాకేష్ గారు, కాంద్రకోట వెటర్నరీ అసిస్టెంట్ కాశీరాజు, గోపాలమిత్ర సతీష్, ఎహె...లు ప్రతాప్, పూర్ణ, షేక్ దర్గలు పాల్గొన్నారు.

# నులిపురుగు మాత్రలు వేసిన ఎంపీ మాధవి



కొయ్యూరు : కొయ్యూరు మండలం డౌనూరు గిరిజన సంక్షేమ వసతిగృహంలో విద్యార్థులకు బుధవారం నులిపురుగుల మాత్రలను అరకు ఎంపి గొడ్డేటి మాధవి వేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించా లన్నారు. కరోనా వ్యాధిపై అవగాహన కార్యక్రమం కల్పించారు. ప్రతి ఒక్కరూ మాస్కులు ధరించాలని, సామాజిక దూరం పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి లలితతో పాటు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

### అంతకాపల్లి పంచాయతీ సర్పంచ్ గా

# సబ్బవరపు నారాయణమూర్తి ప్రమాణ స్వీకారం



సబ్బవరం : ఫీచర్స్ ఇండియా :మండలంలోని అంతకా పల్లి పంచాయతీ గ్రామ సర్పంచ్ గా సబ్బవరపు నారాయణమూర్తి బుధవారం ఉదయం 9.45 నిమిషాలకు ప్రమాణ స్వీకారం చేశారు.అలాగే ఉప సర్పంచ్ గా గొర్లి అప్పారావు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ప్రమాణ స్వీకార మహొత్సవం సభకు ముఖ్య అతిథిగా వైయస్సార్సీపి రాష్ట్ర కార్యదర్శి చొక్కాకుల వెంకట్రావు పాల్గొని ఆయన మాట్లాడుతూ పంచాయతీ నాలుగో విడత ఎన్నికల్లో వైయస్సార్ సిపి అభ్యర్థి సబ్బవరపు నారాయణమూర్తి సర్పంచిగా 913 ఓట్లు మెజార్టీతో గెలుపొందారు. ఆయనకు ముందుగా శుభాకాంక్షలు తెలియజేశారు పెందుర్తి నియోజకవర్గం శాసనసభ్యులు అదీప్ రాజు ఆధీనంలో ప్రజలం దరూ ఈ ఎన్నికలకు ఎంతో ఆస్వాదించారు. ఎమ్మెల్యే అదీప్ రాజు ఈ రెండేళ్లలో అంతకాపల్లి పంచాయతీకి 50 కోట్ల నిధులతో అభివృద్ధి చేశారన్నారు .రాష్ట్రంలో వైఎస్ఆర్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు 85శాతం గెలుపొందడం జరిగిందన్నారు .రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పెట్టిన అనేక సంక్షేమ పథకాలు చూసి ప్రజలు ఆకర్షితులవుతున్నారు.అనంతరం గ్రామ నూతన సర్పంచ్ సబ్బవరపు నారాయణమూర్తి మాట్లాడుతూ పంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్ గా అత్యధిక మెజార్టీతోగెలుపుకు ముఖ్య కారకులైన చొక్కాకుల వెంకట్రావు ,చొక్కాకుల గోవిందా ,ఎస్ ముత్యాలనాయుడు, సబ్బవరపు దేముడుబాబు, అంత కాపల్లి పంచాయతీ ప్రజలందరికీ కృతజ్ఞతలు మరియు ధన్యవాదాలు తెలియజేశారు. నా మీద ఏదైతే నమ్మకంతో నన్ను సర్పంచ్ గా ఎన్నుకొని అంతకాపల్లి పంచాయతీ ప్రజలకు సేవ చేసే భాగ్యం కల్పించనందకు ప్రజలకు మరోసారి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.

# గ్రేటర్ విశాఖ 89వ వార్డు ఇండిపెండెంట్ అభ్యర్థి కి

## ఉంగరం గుర్తు కేటాయింపు





గోపాలపట్నం : జీవీఎంసీ 89 వ వార్డు ఇండిపెండెంట్ అభ్యర్థి సింయాద్రి గోవిందరావు కు ఎలక్షన్ కమిషన్ ఉంగరం గుర్తు ను కేటాయించింది బుధవారం వార్డులో విస్తృతంగా పర్యటించి తనను గెలిపిస్తే ఎటువంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపడతానొ వార్డు ప్రజలకు వివరించారు ఈ సందర్భంగా గోవిందరావు మాట్లాడుతూ ఉంగరం గుర్తు పై ఓటు వేసి తనను అత్యధిక మెజార్టీతో గెలిపిస్తే వార్డు ని అభివృద్ధి పదంలో నడిపిస్తానని తెలిపారు ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంచారు ఈ కార్యక్రమంలో కార్యకర్తలు మహిళలు అధిక సంఖ్యలో అభిమానులు పాల్గొన్నారు.

# 92 వ వార్డులో వైసీపీ అభ్యర్థి సుడిగాలి పర్యటన



గోపాలపట్నం : జీవీఎంసీ ఎన్నికలలో భాగంగా 92 వ వార్డు వైసిపి అభ్యర్థి బివిఎస్ఎస్ దేవి(స్వాతి) వార్డు పరిధిలో సుడిగాలి పర్యటన చేశారు. ప్రచారంలో భాగంగా జనతాకాలనీ పద్మనాభ నగర్ లొ ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంచుతూ ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి తనను అత్యధిక మెజారిటీతో గెలిపించ వలసినదిగా ఓటర్లను అభ్యర్థించారు.

తనను గెలిపిస్తే వార్డును అభివృద్ధి పథంలో నడిపిస్తానని హామీ ఇచ్చారు... ఈ కార్యక్రమంలో విశాఖ పట్నం పార్లమెంటరీ నియోజకవర్గం వర్కింగ్ ప్రెసిడెంట్ బెహరా భాస్కరరావు, బెహరా విజయ చైతన్య, బెహరా రవితేజ, వార్డు అధ్యక్షులు జి.అప్పల స్వామి నాయుడు, గేదెలమురళీకృష్ణ, కంపర సత్తిబాబు, జగదీష్, శంకరరావు, షేక్ వల్లి, ఎం శ్రీనివాస్ రెడ్డి, శ్రీను,కాల్ల శ్రీదేవి, కృష్ణవేణి, నాగలక్ష్మి విమల, నరేష్, రమణమ్మ, కంపర కోటేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

# శరభన్నపాలెంలో మంచినీరు, రోడ్ల సమస్యలపై పిఒకు వినతి

కొయ్యూరు : కొయ్యూరు మండలం శరభన్నపాలెం ఎంపిటిసి సెగ్మెంట్ పరిధిలో ఉన్న మంచినీటి సమస్యలు, రోడ్ల సమస్యలను పరిష్కరించాలని బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లోకులగాంధీ బుధవారం పాడేరు ఐటిడిఎ పిఒ వెంకటేశ్వర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా లోకులగాంధీ మాట్లాడుతూ శరభన్నపాలెం వాల్మీకిపేటలో ఉన్న బోరుబావిన బాగు చేయించాలని, లేదా నూతనంగా తవ్వించాలన్నారు. అలాగే శరభన్నపాలెం నుంచి నిమ్మగెడ్డ మీదుగా సరమండ, దద్దుగుల వరకు, శరభన్నపాలెం నుంచి వెలగలపాలెం, కొత్తపాలెం, తప్పలమామిడి మీదుగా చింతపల్లి మండలానికి చెందిన పివిటిజి గ్రామాలకు రోడ్డు సదుపాయం కల్పించాలని కోరామన్నారు. శరభన్నపాలెం నుంచి కంపరేగుల, బట్టుమెట్ట గ్రామాలకు కూడా రోడ్డు సదుపాయం లేక వర్షాకాలంలో నానా అవస్థలు పడుతున్నారని, తక్షణమే బ్రిడ్జిలో పాటు రహదారి నిర్మాణానికి చర్యలు తీసుకోవాలన్నారు. పైరహదారుల నిర్మాణం వల్ల గిరిజన రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని, ఆరోగ్య సమస్యలు ఉన్న వారు తక్షణమే వైద్యం చేయించుకోవడానికి అనువుగా ఉంటుందన్నారు. దీనిపై పిఒ సానుకూలంగా స్పందించారన్నారు. ఈ కార్యక్రమంలో శరభన్నపాలెం బిజెపి ఎంపిటిసి అభ్యర్థి దూరి సత్యవతి, నడింపాలెం పంచాయతీ వార్డు మెంబర్ పంద్ర చిట్టిబాబు, జనసేన నాయకులు రీమల పరమేష్, రవిప్రకాద్, బోడచంటిబాబు పాల్గొన్నారు.



పిఒకు వినతిపత్రం అందజేస్తున్న లోకులగాంధీ

# అరకు గిరిజన మోర్చ ప్రధాన కార్యదర్శిగా

## అరిమెలా రాజు




కొయ్యూరు : అరకు గిరిజన మోర్చా ప్రధాన కార్యదర్శిగా ఆరిమెల రాజు నియమించడం జరిగిందని భారతీయ జనతాపార్టీ మండల నాయకులు మురుకుర్తి అప్పలరాజు తెలిపారు. పార్టీకి చేసిన సేవలను గుర్తించి ప్రధాన కార్యదర్శి పదవి ఇచ్చినందుకు గాను, బిజెపి పార్టీ నాయకులకు కార్యకర్తలకు రుణపడి ఉంటానని అరిమెలా రాజు తెలిపారు.

### రేణిగుంట విమానాశ్రయంలో చంద్రబాబు నాయుడుని

# పోలీసులు అడ్డుకోవడం అత్యంత హేయమైన చర్య

### - మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్



పాడేరు : డుంబ్రిగూడ మండలం బుధవారం పోతాంగి పంచాయతీలో పర్యటిస్తూ విలేకర్ లతో మాట్లాడుతూ చిత్తూరు జిల్లా పర్యటనకు బయలుదేరిన తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడుని రేణిగుంట విమానా శ్రయంలో పోలీసులు అడ్డుకోవడం తీవ్రంగా ఖండిస్తున్నామని మాజీ మంత్రి శ్రావణ్ కుమార్ పేర్కొన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా చిత్తూరు జిల్లా పర్యటనకు బయలుదేరిన చంద్రబాబుని మరియు తెలుగుదేశం పార్టీ నాయకులను, కార్యకర్తలను హౌస్ అరెస్టు చేయటం పోలీసుల తీరు చూస్తుంటే అధికార వైసీపీ ప్రభు త్వానికి ఏవిధంగా తొత్తులుగా వ్యవహరిస్తున్నారో అర్థమవతోందని అన్నారు. ఈ రాష్ట్ర ముఖ్యమంత్రికి తాడేపల్లి గడప దాటి ప్రజా క్షేత్రంలోకి వచ్చే ధైర్యం లేదు ప్రతిపక్ష నాయకుడు ప్రజాక్షేత్రం లోకి వెళ్ళి పర్యటిస్తా అంటే ఈ పిరికిపంద ముఖ్యమంత్రి ఎందుకు భయపడుతున్నారో ప్రజలకు చెప్పాలి...అధికార పార్టీ కి లేని కరోన ఆంక్షలు ప్రతిపక్ష నేతకు ఎందుకు...? పార్టీ కార్యకర్తలు నాయకులతో మాట్లాడుకునే స్వేచ్ఛ కూడా ఈ రాష్ట్రంలో లేకుండా పోతుందని విమర్శించారు. పోలీసులు కూడా ఏకపక్షంగా వ్యవహరించడం మంచి పద్ధతి కాదు గత విశాఖ పర్యటనలో డీజీపీ గారికి కోర్టు చివాట్లు పెట్టిన సంగతి అప్పుడే ఎలా మర్చిపోయారు రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా కరువైందన్నారు. గతంలో చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఇదేవిధంగా వ్యవహరించి ఉన్నట్లయితే జగన్ మోహన్ రెడ్డి అడుగు బయట కూడా వేయలేక పోయేవారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. కానీ ఆనాడు చంద్రబాబునాయుడు ఒకటే ఆలోచించారు ప్రజా స్వామ్యంలో ప్రతిపక్షానికి కూడా గొంతు ఉండాలని భావించారు. నేడు ఆ పరిస్థితి రాష్ట్రంలో కనిపించడం లేదనీ ఆవేదన వ్యక్తంచేశారు. ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే వారిపైన అక్రమ కేసులు పెట్టడం, భౌతికంగా దాడులు చేయడం రాష్ట్రంలో రాజారెడ్డి రాజ్యాం గాన్ని అమలు చేస్తున్నారన్నారు. 14సం।రాలుగా మన రాష్ట్రానికి ముఖ్య మంత్రిగా ఇప్పుడు ప్రతిపక్ష నేత గా ఉన్న అతనికి ఇలా కించపరచడం తప్పు అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి శ్రావణ్ కుమార్ తో పాటు టీడీపీ మండల అధ్యక్షుడు తుడుము సుబ్బారావు పార్టీ ప్రధాన కార్యదర్శి పొత్తి జెడ్పీటీసీ అభ్యర్థి కొర్ర దన్నేరావు, అరమ ఎంపిటిసి అభ్యర్థి ఆనంద్ మాజీ జెడ్పీటీసీ ప్రిమకర్ మంద్యాగురు స్వామి భాస్కర్ మురళి సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# పిల్లలందరికి నులిపురుగుల నివారణ మాత్రలు



అచ్యుతాపురం : నులిపురుగుల నిర్మూలనలో భాగంగా పిల్లలందరికి నులిపురుగుల మాత్రలు అందేలా పటిష్టమైన చర్యలు తీసుకున్నామని వైద్యాధికారిణిలు రబియా పర్వీన్ , బి అలేఖ్య అన్నారు. బుధవారం స్థానిక పి హెచ్ సి పరిధిలో గల జాతీయ నులిపురుగుల నివారణ వారోత్సవాలు సందర్భంగా స్థానిక పి హెచ్ సి పరిధిలో 1 నుండి 19 సంవత్సరాలలోపు పిల్లలకు నులిపురుగుల మాత్రలు అందించారు. ఈ సందర్భంగా వైద్యాధికారిణిలు మాట్లాడుతూ ఈ నెల 3 నుండి 9 తేది వరకు జరిగే ఈ కార్య క్రమంలో పిల్లలందరికి నులిపురుగుల నివారణ మాత్రలు అందేలా ఆరోగ్య సిబ్బంది కలిసి కట్టుగా పనిచేసి విజయవంతం చేయా లన్నారు . మొదటి రోజు 4520 మంది పిల్లలకు పంపిణి చేశామని ఇంకా 9000 మంది పిల్లలకు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఒ వేణుగోపాల్, హెచ్ ఎస్ ఎరుకు నాయుడు, హెచ్ ఏ అప్పలకొండ, అప్పారావు, ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అవకాశం ఇవ్వండీ... అభివృద్ధి చేసి చూపిస్తా...

## 31వ వార్డు టీడీపీ అభ్యర్థి వానపల్లి రవికుమార్



విశాఖపట్నం : మార్చి 10 న జరగనున్న జీవీఎంసీ ఎన్నికల్లో 31 వ వార్డు టీడీపీ అభ్యర్థిగా గెలిపించి ఒక్క అవకాశం ఇస్తే వార్డు అభివృద్ధి చేసి చూపిస్తానని 31 వ వార్డు టీడీపీ అభ్యర్థి వానపల్లి రవికుమార్ ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.ఎన్నికల నియమావళి కి అనుగుణంగా బుధవారం వార్డులో అమ్మోరు వీధి, కనకల దిబ్బ, డాబాగార్డెన్స్,లలితా కోలని, అమరావతి లైన్, స్ప్రింగ్ రోడ్ తదితర ప్రాంతాల్లో పర్యటించారు.అనంతరం వార్డు కార్యాలయంలో ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, వానపల్లి యువసేన సభ్యులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వానపల్లి రవికుమార్ మాట్లాడుతూ తాను పార్టీ పరంగా చేస్తున్న సేవా కార్యక్రమాలు, వార్డు అభివృద్ధి పనులను గుర్తించి టీడీపీ నాయకత్వం 31 వ వార్డు అభ్యర్థిగా పోటీ చేసే అవకాశం కల్పించిందని గుర్తు చేస్తూ అధిష్టానంకు వార్డు ప్రజానీకం తరపున కృతజ్ఞతలు తెలిపారు. వార్డులో మౌలిక సదుపాయాల కల్పనకు అధిక ప్రాధాన్యం ఇస్తానని, వార్డు సమస్యలపై ఇప్పటికే ఓ అంచనాకు రావడం జరిగిందని తెలిపారు. గతంలో ఇదే వార్డు కార్పొరేటర్గా పనిచేసిన అను భవం ఉందని పేర్కొన్నారు. పదవులతో సంబంధం లేకుండా నిరంతరం వార్డు అభివృద్ధికి కృషి చేశానని పేర్కొన్నారు. కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు సారిపల్లి మహేష్, నాయకులు కనకరాజు, అప్పారావు,విజయ్, లోహిత్, నరేష్, శ్రీను, రవి తదితరులు పాల్గొన్నారు.

**కార్యాలయంలో సంబరాలు** : ఉత్కంఠ వాతావరణంలో మంగళవారం రాత్రీ 10 గంటల సమయంలో 31వ వార్డు టీడీపీ అభ్యర్థిగా బిఫారం అందుకున్న శుభ సందర్భాన్ని పురస్కరించుకొని వార్డు కార్యాలయంలో నాయకులు, అభిమానులు, కార్యకర్తలు,కుటుంబ సభ్యులు నడుమ వానపల్లి రవికుమార్ అందరికీ మిఠాయిలు పంచుకొంటూ సంబరాలు చేసుకున్నారు. పలువురు వార్డు కులసంఘాల పెద్దలు కలిసి వానపల్లి కి శుభాకాంక్షలు తెలిపారు.

# కింతాడ శ్రీనివాసరావు సేవలు మరువలేనివి

*- కుటుంబ సభ్యులను పరామర్శించిన చోడవరం వరసిద్ధి భవాని మెకానిక్ సంఘం నాయకులు*

*- 10, వేలు ఆర్థిక సహాయం*



**శ్రీనివాసరావు కుటుంబ సభ్యులకు నగదును అందజేస్తున్న చోడవరం వరసిద్ధి భవాని మెకానిక్ సంఘం నాయకులు**

చోడవరం : ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన గాజువాక నివాసి కింతాడ శ్రీనివాసరావు కుటుంబ సభ్యులను చోడవరం శ్రీ శ్రీ వరసిద్ధి భవాని మెకానిక్ సంఘం నాయకులు బుధవారం పరామర్శించారు. ఈ సందర్భంగా శ్రీనివాస రావు కష్టమర్లకు, మెకానిక్ ల సంఘానికి అందించిన సేవలను గుర్తు చేసు కొని అతని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం చోడవరం శ్రీ శ్రీ వరసిద్ధి భవాని మెకానిక్ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు , సభ్యులు దాడి రేవంత్ కుమార్, డి ఈశ్వరరావు, కే సతీష్, సాంబమూర్తి, నాగులపల్లి సంతోష్ తదితరుల చేతుల మీదుగా పదివేల రూపాయలు శ్రీనివాస్ కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రగతి టు వీలర్ మెకానిజం వర్కర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ (గాజువాక) అధ్యక్ష, కార్యదర్శులు బాలి బోయిన శ్రీనివాసరావు, అప్పారి విష్ణు మూర్తి, జి దామోదర్ రావు, పివిఎస్ఎన్ కుమార్, డి టి ఎస్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# అనకాపల్లి అభివృద్ధి వైసీపీతోనే సాధ్యం : ఎమ్మెల్యే గుడివాడ



అనకాపల్లి : జీవీఎంసీ 84 వ వార్డు రింగ్ రోడ్డు పార్టీ కార్యాలయంలో బుధవారం. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం కార్యదర్శి పలకా రవి ఆధ్వర్యంలో మహిళలతో ఆత్మీయ సమావేశంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శాసనసభ్యులు గుడివాడ అమర్నాథ్ పాల్గొని ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రాష్ట్రాన్ని ఎంతగానో అభివృద్ధి చేయడంతో పాటు. మహిళలకు ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని ఆయన అన్నారు. విశాఖపట్నం సమానంగాఅనకాపల్లి కూడా అభివృద్ధి చేయాలని ముఖ్యమంత్రికి తెలియజేశా మన్నారు. విశాఖపట్నం నుండి వరకు అగనంపూడి వస్తున్న మెట్రో ప్రాజెక్టునూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి. రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి తో చర్చించి అనకాపల్లి వరకు మెట్రో ప్రాజెక్ట్ లు పొడిగింపు జరిగిందన్నారు. మెట్రో ప్రాజెక్ట్ ఎనిమిది కిలోమీటర్లు 1,600 కోట్ల రూపాయలు ఖర్చు అవుతుంది అన్నారు. పట్టణ వాసులకు పరిశుభ్రమైన తాగునీరు అందించే అగనంపూడి నుండి 33 కోట్ల రూపాయలతో కూడా త్రాగునీరు ప్రాజెక్టు. 500 కోట్ల రూపాయలతో మెడికల్ కాలేజీ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి కూడా నిర్మిస్తున్నారు. 83, 84 వార్డులో ఉన్న ప్రధాన సమస్య అయిన 22 ఏ భూములను సమస్య పరిష్కారానికి ముఖ్యమంత్రితో చర్చించామని త్వరలోనే పరిష్కరిస్తామన్నారు. ఐదు కార్పొరేట్ అభ్యర్థులు మహిళలకే కేటాయించామని ఆయన అన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారులు ఉన్నందున 84 వ వార్డు అభ్యర్థి పలకా యశోదతో పాటుమిగిలిన నలుగురు కార్పొరేట్ అభ్యర్థులను గెలిపిస్తే పట్టణాన్ని మరింత అభివృద్ధి చేసి చూపిస్తామని ఆయన అన్నారు. ఈనెల పదో తారీఖున జరగనున్న జీవీఎంసీ ఎన్నికల్లో అందరూ పాల్గొని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ నాయకులో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు. పలకా వరలక్ష్మి. కోరుకొండ రాఘవ.మాధురి నాయుడు. అప్పికొండ రవిశంకర్. దిండు జగ్గ అప్పారావు. రేపాక మధు. మాడగుల శ్రీనివాసరావు. అప్పల గోవిందరావు. సరిస గంగరాజు.కరణంశ్రీనివాసరావు సూరి శెట్టి వికాస్. కాండ్రేగుల శ్రీను. శఠగోపం క్రాంతికుమార్. కొణతాలశివ. కొణతాల రంగా. కటారి దేవుడు. మాఊరు అయ్యప్ప.యల్లపుగోవింద్. ఆడారి రవి కుమార్ 84 పాటు కార్యకర్తలు నాయకులు. అధిక సంఖ్యలో మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# కేడిపేట కళాశాల చైర్మన్‌గా ఆనంద్



గొలుగొండ : గొలుగొండ మండలం కేడిపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల పేరెంట్స్ కమిటీ చైర్మన్‌గా దిమిలి ఆనంద్, వైస్ చైర్మన్‌గా శెట్టి రాజుబాబులను బుధవారం విద్యార్థుల తల్లి దండ్రులు ఎన్నుకున్నారు. ఈ మేరకు కళాశాల ప్రిన్సిపాల్ మడ్డు శ్రీనివాసరావు అధ్యక్షతన విద్యార్థులు తల్లిదండ్రులు సమావేశం నిర్వహించారు. దీంతో చైర్మన్, వైస్ చైర్మన్‌తో పాటు మరో 10 మంది పేరెంట్ కమిటీ సభ్యులుగా ఎన్నుకోబడ్డారు.

ఈ కార్యక్రమంలో అధ్యాపకులు అంకంరెడ్డి శ్రీనివాసరావు, చిన్ని, గోవిందు, శ్రీనివాస్, నాగేశ్వరి, శంకర్, పూర్ణే శ్వరరావునాయుడు తదితరులు పాల్గొన్నారు.

# 80వ వార్డులో వైసీపీ విజయం తథ్యం - ఎంపీ సత్యవతి





అనకాపల్లి : జీవీఎంసీ 80 వవార్డు పరిధోలని వీలీన గ్రామాలు రాజుపాలెం, ఎరుకువానిపాలెం, గొర్లివానిపాలెం, తదితర ప్రాంతాలలో వైసీపీ కార్పోరేటర్ అభ్యర్ధిని కొణతాల నీలిమా భాస్కర్లను గెలపించాలని కోరుతూ ఎంపీ భీశెట్టి సత్యవతి, ఎమ్మెల్యే గుడివాడ అమర్‌నాధ్ వైసీపీ వైసీపీ పార్లమెంటరీ పరిశీలకులు దాడి రత్నాకర్ జీవీఎంసీ ఎన్నికల పరిశీలకులు దాడి జయవీర్ ఇతర వైసీపీ నాయకులు, కార్యకర్తలు విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఎంపీ సత్యవతి మాట్లాడుతూ నా కూతురు కొణతాల నీలిమాను రానున్న జీవీఎంసీ ఎన్నికలలో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని, ఆమె కోరారు. ఎమ్మెల్యే అమర్‌నాధ్ మాట్లాడుతూ నీలిమాను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్దించారు.రత్నాకర్ మాట్లాడుతూ వైసీపీ సంక్షేమ పధకాలే తనకు శ్రీరామరక్ష అని అన్నారు. జయవీర్ మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం పనితీరు చూసి, ఓర్వలేక ప్రతిపక్షాలు దుష్ప్రచారాలు చేస్తున్నారని అవి ఏవి నమ్మవద్దునని ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి సోదరి నీలిమాను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్సార్సీపీ నాయకులు కొణతాల శ్రీనివాసరావు, కె.ఎమ్. నాయుడు, కాండ్రేగుల శ్రీరామ్,కర్రి రమేష్, కర్రి మోది నాయుడు,నగిరెడ్డి రాంబాబు,ఎర్ర సింహాద్రి,పాతుని శ్రీను,గుర్రం సత్యారావు, గొల్లవిల్లి వాసు, గొల్లవిల్లి త్రినాధ్, గొల్లవిల్లి రాజు, గొల్లవిల్లి చిరంజీవి,చెల్లుబోయిన అప్పలనాయుడు, శిమ్మ గోపి, శిమ్మ శ్రీను, ఎర్ర నాగరాజు, ఎర్ర అప్పారావు, శిమ్మ మాణిక్యం, బత్తిన గణేష్, సబ్బవరం శంకర్,కొత్తపల్లి సన్యాసిరావు,నందరపు శ్రీనివాసరావు, నందరపు ప్రభాకరరావు, కరణం తాతారావు, కోరుబిల్లి ఆరుద్ర,కర్రి అప్పాజీ,విల్లూరి శేఖర్, విల్లూరి సంతోష్, కొణతాల చందు, పెంటకోట సునీల్ మరియు మహిళలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాలాన్ని బట్టి మాయిశ్చరైజింగ్

శరీరంలో చర్మం చాలా సున్నితంగా మరియు పెళుసుగా ఉంటుంది. మీ చర్మం కోసం జాగ్రత్తలు తీసుకొనేప్పుడు తగినంత ఎక్స్ట్రా కేర్ తీసుకోవడం చాలా అవసరం. చర్మం సంరక్షణలో ఏది పడితే అది లోషన్లు కానీ, మాయిశ్చరైజర్లు కానీ అప్లై చేయకూడదు. సీజన్ బట్టి ముఖ చర్మంలో కొన్ని సమస్యలను ఎదుర్కోవల్సి వస్తుంది కాబట్టి, కాలాన్ని బట్టి, మాయిశ్చరైజర్స్, ఫేస్ క్రీములు లోషన్లు ఎంపిక చేసుకోవాలి.

ముఖ్యంగా చర్మంలో ఏర్పడే ఇన్ఫెక్షన్స్ మొదలు కొని రియాక్షన్స్ వరకూ అన్ని సమస్యలను చర్మం ఎదుర్కొంటుంది. చర్మంలో వివిధ రకాల కణాలు, కణజాలాలు కలిగి ఉంటుంది. నార్మల్ స్కిన్ పరిస్థితి బట్టి ఆయిల్ స్కిన్ మరియు డ్రై స్కిన్ మీద స్పందిస్తుంటుంది. ఒక వేళ మీది సెన్సిటివ్ స్కిన్ అయినట్లె%తే పరిస్థితి బట్టి మీరు చాలా డిఫరెంట్ జాగ్రత్తలు తీసుకోవల్సి ఉంటుంది.

**చర్మానికి మాయిశ్చరైజింగ్:** మీ చర్మం తత్వం ఎలాంటిదైనా, సరే చర్మానికి కాలాన్ని బట్టి, అదనపు జాగ్రత్తలు తీసుకోవడం చాలా అవసరం. చర్మానికి మీరు ఏం అప్లై చేసిన చర్మం హైడ్రేట్‌గా మారుతుంది . ముఖ్యంగా చర్మాన్ని ఎల్లప్పుడూ తేమగా మరియు ఆరోగ్యంగా ఉంచుకోవడం చాలా అవసరం. ఎల్లప్పుడూ చర్మాన్ని హైడ్రేషన్‌లో మరియు కాంతివతంగా ఉంచుకోవడానికి వివిధ కారణాలున్నాయి . చర్మం ఎల్లవేళలా మాయిశ్చరైజర్‌గా ఎందుకు ఉంచుకోవాలనేదానికి ఈ క్రింది కొన్ని కారణాలను తెలపడం జరిగింది.

**రేడియంట్ స్కిన్:** చర్మానికి తేమగా ఉంచుకోవడం వల్ల ఎల్లప్పుడు, చర్మం తేమగా మరియు కాంతివంతంగా నిర్వహించడానికి సహాయపడుతుంది. ఒక మంచి మాయిశ్చరైజింగ్ ను ఉపయోగించి చర్మంను ఎప్పుడూ తేమగా ఉంచుకోవాలి . అలా రెగ్యులర్‌గా చేసినప్పుడు, చర్మం కాంతివంతంగా మారుతుంది.

**రసాయనిక ఉత్పత్తులను నివారించాలి:** చర్మం కొన్ని రకాల రసాయనాలు పడవు. ముఖ్యంగా బయో కెమికల్స్ రియాక్షన్‌ను ఇస్తాయి. మీ చర్మం సరిగా హైడ్రేషన్ చెందకుండా ఉన్నట్లైతే, అప్పుడు ఇటువంటి రియాక్షన్స్ చర్మానికి హాని కలిగిస్తాయి. అటువంటి దుష్పభావాలను నివారించాలంటే ఎల్లప్పుడూ చర్మంను తేమగా ఉంచుకోవాలి.

**కణజాలాలను మరమత్తు చేస్తుంది:** ఎప్పుడైతే మీ చర్మానికి మాయిశ్చరైజ్ మరియు తేమగా ఉంచుకోవగలుగుతారో అప్పుడు, కణజాలాల మరమత్తు చాలా సులభం అవుతుంది . డ్యామేజ్ అయిన కణజాలల వల్ల చర్మానికి హాని కలుగుతుంది . స్మూత్ మరియు సాఫ్ట్ స్కిన్ కూడా టిష్యు డ్యామేజ్ ను రిపేర్ చేస్తుంది . అందుకు మీరు రెగ్యులర్ గా చర్మంను మాయిశ్చరైజింగ్‌గా ఉంచుకోవాలి.

**ముడుతలను నివారిస్తుంది:** ఎప్పుడైతే మీ చర్మాన్ని తేమగా ఉంచుకోగలుగుతారో, అప్పుడు మీ ముఖంలో మరియు శరీరంలో తక్కువ ముడుతలను కలిగి ఉంటారు. చర్మంలో ముడుతలకు ముఖ్య కారణం డీహైడ్రేషన్. ఈ డీహైడ్రేషన్ తగ్గించుకోగలిగినట్లైతే మీ శరీరంలో ఎటువంటి ముడుతలుఏర్పడవు. మీ చర్మం సున్నితంగా మరియు సాఫ్ట్‌గా ఉంటుంది.

**ఇన్ఫెక్షన్‌ను నయం చేస్తుంది:** ఎప్పుడైతే చర్మం డీహైడ్రేషన్‌కు గురౌవుతుందో, అంటే చర్మానికి సరిపడా తేమ అందడం లేదని గ్రహించాలి. దాని వల్ల అనేక ఇన్ఫెక్షన్స్‌ను ఎదుర్కోవల్సి వస్తుంది . మాయిశ్చరైజింగ్ మీ చర్మానికి చాలా మేలు చేస్తుంది మరియు అన్ని రకాల ఇన్ఫెక్షన్స్‌ను నివారిస్తుంది. డీహైడ్రేషన్ స్కిన్ వల్ల మొటిమలు మరియు ఇతర స్కిన్ ఇన్ఫెక్షన్స్‌ను కారణం అవుతుంది. అటువంటి చర్మ సమస్యలున్నప్పుడు, మీరు శరీరానికి తగినంత నీరు అవసరం అవుతుం దని గ్రహించాలి. ఎప్పుడైతే మీ చర్మం తేమగా ఉంటుందో, అప్పుడు చర్మంలో ఎటువంటి ఇన్ఫెక్షన్స్ కానీ, మొటిమల సమస్యలు కానీ ఉండవు.

**డ్యామేజ్ స్కిన్ నివారిస్తుంది:** చర్మం ఎప్పుడూ తేమగా ఉంచుకొన్నట్లైతే , చర్మం చాలా సులభంగా తేలికపడుతుంది. డ్రై స్కిన్ వల్ల చర్మం మీద క్రాక్స్ మరియు ఇతర సమస్యలకు దారితీస్తుంది. డ్రై స్కిన్ ఉన్నప్పుడు చర్మం దురద మరియు చర్మం డ్యామేజ్ కు కారణం అవుతుంది.

# చిన్నారుల్లో డిప్రెషన్

ఒకే ఇంట్లో ఉండే ఇద్దరు పిల్లల్లో ఒకరిని ఒకలా, మరొకరిని ఇంకోలా చూస్తే వారిలో ఆత్మ న్యూనతా భావం పెరుగుతుందని పరిశోధకులు అంటున్నారు. ముఖ్యంగా చిన్నతనంలో పిల్లల మధ్య వారి తెలివితేటల విషయంలో ఉన్న తేడా పట్ల తల్లిదండ్రులు ఎంత సమతూ కంతో వ్యవహరిస్తే అంత మంచిది. ఇలా వారి మధ్య ఉండే తేడాలను పదేపదే ప్రస్తావించి వారిపై మానసిక ఒత్తిడి తెస్తే మాత్రం ఆ భావన ఆ పిల్లల్లో పెరిగి తామెం దుకూ పనికిరామన్న ఆత్మ న్యూనతకు దారి తీస్తాయి. ఈ బీజాలను నాటేది వేరెవరో కాదు...స్వయానా తల్లిదండ్రులే. దాని వల్ల పిల్లలు పెద్దయ్యాక వారి మధ్య ప్రేమానురాగాలు పెంపొందడానికి బదులుగా ఈర్ష్య, అసూయలు వెల్లువెత్తుతాయి. ఇదే ఆత్మన్యూనతా భావంగా స్థిరపడుతుంది. ఈ ఆత్మన్యూనతా భావం అనేది ఒక వ్యక్తి జీవితంలో వారి చిన్నతనంలోనే తల్లిదండ్రులు ఇతర పెద్దల అజాగ్రత్తవల్ల, బాధ్యతా రహితమైన వ్యాఖ్యల వల్ల వారి మస్తిష్కంలో నాట బడ తాయి. దాని ప్రభావం మనిషి వ్యక్తిత్వాన్ని దెబ్బతీసిగాని వదలదు. పెద్దలు పిల్లలను తోటి పిల్లలతో పోల్చి మాట్లాడడం లాంటి పొరపాటు చేస్తుంటారు. ఆ మాటలకు ఆ లేత హృదయాలు ఎంతగా గాయ పడతాయో చెప్ప లేము.

ఇక ఆడపిల్లలైతే రూపలావణ్యాలతో అక్కతో, చెల్లితో పోల్చి వారు బాధపడేలా చేస్తారు. రంగులో ఆ పిల్లలను పోల్చి బాల్యం లోనే నల్ల పిల్ల అని ముద్ర వేస్తారు. పొట్టివారైతే పొట్టిపిల్ల అని అంటూ ఆ భావన వారిలో కలిగేలా చేస్తారు. ఇలాంటి మాటల వల్ల ఆ పిల్లల్లో ఆత్మన్యూనతాభావం క్రమంగా పెరిగి బాధను ఎవరికీ చెపలేక తమలో తామే కుంగిపోతుంటారు.




# సమతుల సూత్రాలు



మహిళలు సమతుల ఆహారాన్ని వేళ ప్రకారం తీసుకుంటూ, శారీరక వ్యాయామానికి సరైన ప్రాధాన్యమిస్తూ ఉంటే అధికబరువు సమస్యే దరిచేరదు. అయితే, చాలామందికి ఆహారం తీసుకోవడంలో సరైన ప్రణాళిక ఉండదు. దాంతో అధిక బరువుతో పాటు అనారోగ్య సమస్యలు కొని తెచ్చుకుంటున్నారన్నది పోషకాహార నిపుణుల అభిప్రాయం. ఆహార ప్రణాళికకు నిపుణులు అందిస్తున్న 5 సూత్రాలు..

భావోద్వేగాల ప్రభావం ఆరోగ్యం మీద చూపుతుంది. ఇలాంటి సమయాల్లో ఆహారాన్ని ఎక్కువగా తీసుకోవడం, లేదా అసలు తీసుకోకపోవడం జరుగుతుంటుంది. మానసిక ఒత్తిడి అదుపులో లేకపోతే ఆహారం మీద అదుపు ఉండదు. అనారోగ్యకరమైన ఆహారం మరింత మానసిక ఒత్తిడికి దారి తీస్తుంది. ఇదొక విషవలయంగా మనిషిని వేధిస్తూనే ఉంటుంది.

మనిషి తన అవసరాలకు అనుగుణంగా ఆహారం తీసుకోవాలి. ఆ ఆహారపదార్థాలు సరియైనపాళ్ళలో వుండాలి. అవి ఆరోగ్యంగా ఉండేందుకు అవసరమైన శక్తినీ, అమినో ఆమ్లాలనీ, విటమిన్లనీ, లవణాలనీ, కొవ్వునీ, పిండి పదార్థాలనీ ఇవ్వగలిగి వుండాలి. ఇటు వంటి ఆహారాన్ని సమతుల్య ఆహారం అంటాం. ఆహారపదార్థాలు సరియైన పాళ్ళలో లేక పోతే... అంటే- కొన్ని పదార్థాలు ఎక్కువైనా, తక్కువైనా అందులోని సమతుల్యత దెబ్బతినే అవకాశం ఉంది. అయితే మనం రోజూ తినే ఆహారాన్నే కొద్దిగా మార్పులు, చేర్పులతో సమతుల్యంగా మలచుకోవచ్చు. సమ తుల్య ఆహారం కన్నా ఆరోగ్యకరమైనదీ, పుష్టికరమైనదీ సాధారణ శ్రమ చేస్తూ జీవనం సాగించే వారికి ఈ విధమైన ఆహారం సమతుల్యంగా ఉండవచ్చు.ఇందుకోసం నిపుణులు అందిస్తున్న పంచ సూత్రాలను చూద్దామా...

### 1.ఆహార ప్రణాళిక:

డైట్ ప్లాన్ సరిగ్గా ఉండాలి కదా అని ఒకే తరహా ఆహారంతో సరిపెట్టేయకూడదు. దీని వల్ల ఆ ప్రణాళిక సవ్యంగా నడవదు. కొన్ని రకాల పదార్థాలు మరికొన్నింటితో కలిపితే రుచిగానే కాదు, ఆరోగ్యానికీ మేలు కలుగుతుంది. అయితే, ఏ పదార్థాలు కలిపితే శరీరానికి మంచిది అనేవి తెలిసుండటం ముఖ్యం. ఉదాహరణకి- చేపలు ఆహారం తీసుకుంటే ఆరోగ్యానికి మంచిదని చాలామందికి తెలుసు. అయితే, చేపలను కూరల రూపకంగానే కాకుండా ఆవిరి మీద ఉడికించి, గ్రిల్ చేసి, ఇతర కూరగాయల సలాడ్స్‌తో తీసుకోవచ్చు.

### 2.ఎంపిక ప్రధానం:

లక్ష్యం వైపుగానే ఆహారపు అలవాట్లు ఉండాలి. మనకు నచ్చునిదె%నా ఆరోగ్యానికి మేలు చేసే ఆహారాన్ని కూడా మెల్ల మెల్లగా మొదలుపెట్టి శరీరానికి అలవాటు చేయవచ్చు. దీని వల్ల లక్ష్యానికి త్వరగా చేరువకావచ్చు.

### 3.భాగస్వామి ఎంపిక:

కుటుంబంలోనో, స్నేహితుల్లోనో, సహోద్యోగుల్లోనూ.. మీలాగే ఆహారనియమాలు పాటించే వ్యక్తిని ఈ నియమాల్లో భాగస్వామిగా ఎంచుకోండి. దీని వల్ల ఆహార నియమాలను పాటించడంలో ప్రోత్సాహం ఉంటుంది. వాయిదా వేసే అవకాశాలు చాలా తక్కువగా ఉంటాయి. వాయిదా వేసినా తిరిగి కొనసాగించే ధోరణి ఈ పద్ధతిలో ఎక్కువ.

### 4.కితాబు ఇచ్చేసుకోకండి:

మీకు మీరుగా నేను చాలా బాగా ఆహార నియమాలు పాటించగలనుఅనే కితాబు ముందే ఇచ్చుకోకండి. ఎప్పుడె%నా నియమాలకు విరుద్ధంగా ఉన్నప్పుడు మిమ్మల్ని మీరు తిట్టుకునే అవకాశం ఉంటుంది. ఈ విధానం వల్ల మీ ప్రణాళిక కూడా పూర్తిగా మూలన పడే అవకాశమూ ఉంది. అందుకే, ప్రతి రోజూ ఈరోజును కొత్తగా, ఇంకా మరింత ఆరోగ్యకరమైన ఆహార నియమాలతో ప్రారంభిస్తాను అనుకోండి.

### 5.ఒత్తిడిని అదుపులో ఉంచండి:

భావోద్వేగాల ప్రభావం ఆరోగ్యం మీద చూపుతుంది. ఇలాంటి సమయాల్లో ఆహారాన్ని ఎక్కువగా తీసుకోవడం, లేదా అసలు తీసుకోకపోవడం జరుగుతుంటుంది. మానసిక ఒత్తిడి అదుపులో లేకపోతే ఆహారం మీద అదుపు ఉండదు. అనారోగ్యకరమె%న ఆహారం మరింత మానసిక ఒత్తిడికి దారి తీస్తుంది. ఇదొక విషవలయంగా మనిషిని వేధిస్తూనే ఉంటుంది. అందుకని మానసిక ఒత్తిడిని అదుపులో ఉంచుకొని, నియమాల అమలు సక్రమంగా జరిగేలా చూడాలి.

### సమతుల్య ఆహారం:

1. బియ్యం - 520 గ్రా, 2. పప్పుధాన్యాలు - 50గ్రా 3. ఆకుకూరలు - 40గ్రా, 4. కూరగాయలు - 70 గ్రా, 5. దుంపలు - 60 గ్రా, 6.పాలు - 200 గ్రా, 7. నూనెలు - 45 మి.లీ, 8. చక్కెర, బెల్లం - 35 గ్రా. అయితే -న్యూట్రీషన్ మన ఆరోగ్యానికి సరిపోయే సమగ్ర ఆహారం సూచిస్తారు.

పప్పు ధాన్యాలకు బదులుగా రెండుకోడి గ్రుడ్లు లేదా 50 గ్రాముల మాంసం, చేప సమానపోషక విలువలు కలిగి వుంటాయి. కొద్దిగా మార్పు లతో ఈ రకమైన పాళ్ళఆహారం తీసుకుంటే అది సమతుల్య ఆహారానికి దగ్గరగా వుంటుంది. సమతుల్య ఆహారంలోకి వివిధ అంశాల పోషక విలువలు తెలుసుకోవలసిన అవసరం చాలా వుంది.

### ఆకుకూరలు - కూరగాయలు:

సమతుల్యఆహారంలో ఇవి అత్యంత విలువైన భాగాలు. పచ్చ టి తాజా ఆకుకూరల్లో, కూరగాయల్లో బి, సి, కె. విటమిన్లు, ఇను ము, కాల్షియం తదితరాలు పుష్కలంగా వుంటాయి. వీటి లో ప్రోటీన్లు, పిండి పదార్థాలూ, కొవ్వులు ఉండవు. అ యితే ఆకుకూరల్లో వుండే పీచుపదార్థం ఆరోగ్య పరిరక్షణలో ముఖ్యమైన పాత్ర వహిస్తుంది. అవసరానికి మించి లావుగా వున్నవాళ్లు తమ ఆహారంలో ఆకుకూరలు, కూరగాయల్ని ఎక్కువచేయడం ద్వారా ఆహారాన్ని క్రమబద్ధం చేసుకోవచ్చు.

# ఇక స్కాటెగ్జిట్...?

బ్రెగ్జిట్ ప్రకంపనలు సద్దుమణగడం ప్రారంభం కాకముందే బ్రిటన్ పలు విధాలుగా రాజకీయ సంక్షోభ పరిస్థితులను ఎదుర్కోవాల్సి వస్తోంది. పర్యవసానాలు బ్రిటన్ సరిహద్దులను దాటి, ఐరోపా ఖండం అంతటికీ వ్యాపిస్తాయేమోననే ఆందో ళన సైతం వ్యక్తమౌతోంది. ఈయూ సభ్యత్వంపై మరోమారు ప్రజాభిప్రాయసేక రణ జరపాలనే ఒత్తిడి పెరుగుతుండగా, స్కాట్లాండ్ ప్రథమ మంత్రి నికోలా స్టర్జన్ బ్రిటన్ నుంచి స్వాతంత్ర్యాన్ని కోరుతూ మరోమారు ప్రజాభిప్రాయసేకరణ జరిగే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయని ప్రకటించారు. స్కాటెగ్జిట్‌కు అనుకూలంగా స్కాట్లు మొగ్గుతున్నారు. ఈయూ నుంచి బ్రిటన్ తప్పుకున్నా స్కాట్లాండ్ మాత్రం కొనసాగడానికి తగు ఏర్పాట్లు చేయాలనే తన వాదనను అది లగ్జెంబర్గ్‌లో జరిగిన ఈయూ కౌన్సిల్ సమావేశానికి విన్నవించింది. బ్రిటన్‌లో స్వయంప్రతిపత్తి కలిగిన భాగంగా ఉన్న స్కాట్లాండ్‌కు విడిగా ఈయూలో సభ్యత్వాన్ని కొనసాగించడం సాధ్యం కాదనే చెప్పాలి.

ఇంగ్లిష్ వారి ఆధిపత్యం పట్ల స్కాటిష్ ప్రజలకున్న అసం తృప్తికి శతాబ్దాల చరిత్ర ఉంది. ఆ జాతీయ ఆకాంక్షల ఆధారంగానే స్టర్జన్ నేతృ త్వంలోని స్కాటిష్ నేషనలిస్ట్ పార్టీ బ్రిటన్ నుంచి స్వాతంత్ర్యాన్ని చాలా కాలంగా డిమాండు చేస్తోంది. 2014లో స్కాట్లాండ్ స్వాతంత్ర్యం కోసం నిర్వహించిన ప్రజాభిప్రాయసేకరణలో 55 శాతం బ్రిటన్‌లో భాగంగా ఉండాలని కోరుకున్నారు. బ్రిటన్ నుంచి స్వాతంత్ర్యం అంటే ఈయూలో సభ్యత్వాన్ని కోల్పోవడమనే వాదన ఆనాడు ఐక్యతావాదుల ప్రధాన అస్త్రం అయింది. బ్రిటన్ పౌరులుగా కంటే ఈయూ పౌరులుగా తమ అస్తిత్వానికి ఎక్కువ విలువనిచ్చే స్కాట్లు ఈయూ సభ్యత్వాన్ని కోల్పోవాల్సి వస్తుందనే ఐక్యతావాదుల వైపు మొగ్గు చూపారు. అలాగే బ్రెగ్జిట్ ఓటింగ్‌లో కూడా ఈయూ సభ్యత్వానికి అనుకూలంగా వారు 62 శాతం మద్దతు పలికారు. ఈ నేపథ్యంలోనే స్టర్జన్ ఏది ఏమైనా స్కాట్లాండ్ ఈయూలో సభ్యత్వాన్ని కొనసాగిస్తుందని, స్వాతంత్ర్యం కోసం మరోమారు ప్రజాభిప్రాయసేకరణకు వెళ తామని ప్రకటిస్తున్నారు. ఈయూ అధ్యక్షుడు మార్టిన్ షుల్జ్‌తో సైతం చర్చిస్తున్నారు.

2014 స్కాట్లాండ్ ప్రజాభిప్రాయ సేకరణలో ఈయూ మౌనం వహించింది. బ్రెగ్జిట్ తదుపరి కూడా అది అదే వైఖరిని అనుసరిస్తుందా అని చెప్పలేం. కానీ జర్మన్ చాన్సలర్ ఏంజెలా మర్కెల్ ముఖ్య మిత్రపక్షానికి చెందిన సీనియర్ సెనేటర్ గుంథర్ క్రిచ్‌బామ్ బ్రిటన్ నిష్క్రమించినా ఈయూ సభ్యత్వం 28గానే ఉంటుంది. స్కాట్లాండ్ స్వాతంత్ర్యం కోసం కొత్తగా ప్రజాభిప్రాయసేకరణను కోరుతుంది, అది ఎలాగూ నెగ్గుతుంది అని చేసిన వ్యాఖ్యలు బ్రెగ్జిట్ తదుపరి కొందరు ఈయూ ప్రముఖుల ఆలోచనా సరళిలో వచ్చిన మార్పును సూచిస్తుంది. ఇదిలా ఉండగా బ్రిటన్‌లోని మరో స్వయంప్రతిపత్తి ప్రాంతం ఉత్తర ఐర్లాండ్‌లో సైతం బ్రిటన్ నుంచి విడిపోయి, ఐర్లాండ్‌లో ఐక్యం కావాలనే డిమాండు ఊపందుకునే సూచనలు కనిపిస్తున్నాయి. బ్రెగ్జిట్ ఓటింగ్ లో స్కాట్లలాగే ఐరిష్ ప్రజలు కూడా ఈయూ సభ్యత్వానికి వ్యతిరేకంగా ఎక్కువగా ఓటు చేశారు. స్కాట్లలాగే, ఐరిష్ ప్రజలకు కూడా బ్రిటన్‌తో ఉన్న వైషమ్యాలు చారిత్రకమైనవి. ఉత్తర ఐర్లాండ్‌లోని ఐఆర్ఏ తిరుగుబాటు 1997కుగానీ సద్దుమణగ లేదు.

2014లో స్కాట్లాండ్ స్వాతంత్ర్యం ప్రజాభిప్రాయం తమ వంటి దేశాలలో వేర్పాటువాద ఉద్యమాలను ప్రోత్సహిస్తుందని స్పెయిన్ అప్పట్లో ఆందోళన వ్యక్తం చేసింది. బ్రెగ్జిట్ తదుపరి స్పెయిన్‌లోని కెటలోనియా స్వాతంత్ర్యం డిమాండు ఊపందుకుంటోంది. గత ఏడాది కెటలోనియన్ పార్టీలు నిర్వహించిన అనధికారిక ప్రజాభిప్రాయసేకరణలో 80 శాతం కెటలోనియన్లు స్వాతంత్ర్యం కోరారు. స్పెయిన్ నుంచి విడిపోయినా సంపన్న వంతమైన కెటలోనియాను ఈయూ వదులుకోదని స్వాతంత్ర్యవాదులవాదన. గ్రీస్, పోర్చుగల్, ఇటలీలలాగే స్పెయిన్ కూడా తీవ్ర ఆర్థిక సంక్షోభంలో ఉంది. 21 శాతం నిరుద్యోగంతో దారీతెన్నూ లేని స్థితిలో ఉంది. పైగా 1975లో ఫ్రాంకో మరణానంతర పరిస్థితికి మించిన తీవ్ర రాజకీయ ప్రతిష్టంభనలో కొట్టుమిట్టాడుతోంది.

స్పానియార్డులు ఈ నెల 26న జరిగిన ఎన్నికల్లో కూడా గత డిసెంబర్‌లోలాగే ఏ పార్టీకి మెజారిటీ రాని పరిస్థితిని పునరావృతం చేశారు. ఏకైక ప్రధాన పార్టీగా తిరిగి అవతరించిన పాప్యులర్ పార్టీ నేత ప్రధాని మరియానో రజాయ్ సంకీర్ణ ప్రభుత్వాన్ని ఏర్పరచడానికి చేస్తున్న ప్రయత్నాలు ఫలించడం లేదు. ఈ పరిస్థితుల్లో కెటలోనియన్ స్వాతంత్ర్యం డిమాండు తిరిగి తెరపైకి వస్తోంది. బ్రెగ్జిట్, కెటలోనియన్లలోనే కాదు, దూరంగా ఉన్న కెనడాలోని క్యుబెక్ జాతి స్వాతంత్ర్య కాంక్షలకు సైతం కొత్త ఊపిరు లూదుతోంది.

ఆంక్షలు లేని స్వేచ్ఛాయుత యూరప్ నిర్మాణమనే ఈయూ మౌలిక లక్ష్యానికి బ్రెగ్జిట్ పర్యవసానంగా విషమిస్తున్న జాతి వైరుధ్యాలు సవాలుగా నిలుస్తున్నాయి. జాతీయవాదం, జాత్యహకారవాదం, గుడ్డి ముస్లిం వ్యతిరేకత, వల సదార్లపట్ల వ్యతిరేకత వంటి ధోరణులు బలపడుతుండటం దేశాలకు, జాతులకు అతీతంగా యూరప్‌ను ఆర్థికంగా, రాజకీయంగా ఐక్యం చేయాలనే దాని ఆకాంక్షకు అపవా దంగా నిలుస్తున్నాయి. బ్రెగ్జిట్ ఫలితాల తదుపరి ఫ్రాన్స్, నెదర్లాండ్స్, డెన్మార్క్, స్వీడన్, జర్మనీ తదితర దేశాల్లోని పచ్చి మితవాద పార్టీలు ఈయూ నుంచి నిష్క్రమణకు ప్రజాభిప్రాయ సేకరణలు జరపాలని కోరడం ప్రారంభిం చాయి. ఫ్రెగ్జిట్ (ఫ్రాన్స్), నెగ్జిట్ (నెదర్లాండ్స్) వంటి పిలుపులు వెల్లువెత్తుతు న్నాయి. ఇవన్నీ నేడు బలహీన ధోరణులే అయినా ఈయూ ఆర్థిక విధానాలను, అది ప్రజలపై అమలు చేసిన, చేస్తున్న కఠోరమైన పొదుపు చర్యలు, సంక్షేమ వ్యయాల కోతల పర్యవసానాలుగా ఉత్పన్నమవుతున్నాయి.

ఫలితంగా తలెత్తుతున్న సామాజిక అసంతృప్తికి యూరప్‌కు వలస వచ్చేవారు బలిపశువులు అవుతుండటం విషాదకరం. 2011-12లలోని ఈయూ సంక్షోభం పరిష్కారం కాకపోవడమే స్వాతంత్ర్య ఉద్యమాల నుంచి జాత్యహంకార, విచ్ఛిన్నకర, విధ్వంసకర ధోరణుల వరకు అన్ని అవాంఛనీయ ధోరణులకు ఊపిరులు పోస్తోంది. చారిత్రక శత్రువులు ఎలా సన్నిహిత భాగస్వాములు కాగలరో ఈయూ నిరూపించి చూపించింది అని నోబెల్ కమిటీ 2012లో ఈయూకు నోబెల్ శాంతి బహుమతిని ప్రకటిస్తూ పేర్కొంది. నేటి పరిణామాలు ఆ మాటలను అపహాస్యం చేస్తున్నట్టుండమే వైచిత్రి. ఐరాపా సంయుక్త రాష్ట్రాలను ఏర్పరచాలనే ఈయూ వ్యవస్థాపకుడు జీన్ మన్నెన్ కల నిజమౌతున్నదా? కరిగిపోనున్నదా?

# ఈ లక్షణాలు మీకుంటే మీరు మేధావే..!


మేధావి అనే మాట వినగానే ముఖం అలా వెలిగిపోతుంది. ఓ మేధావి గురించి మాట్లాడినా, చెప్పినా, లేదా అతడిని చూసినా ఓ రకమైన సంతోషం కలుగుతుంది. ఇంతకీ మేధావి అంటే ఎవరు? అసలు అతడికి ఎలాంటి లక్షణాలు ఉంటాయి? మేధావి గురించే మాట్లాడుకునే వారిలో మేధావి లక్షణాలు లేవా.. మేధావి కావాలంటే ఎలాంటి లక్షణాలు ఉండాలి అనే అంశంపై బ్రిటన్‌కు చెందిన ఓ అధ్యయనం కొన్ని వివరాలు వెల్లడించింది. ముఖ్యంగా ఈ ఐదు లక్షణాలు ఉంటే మాత్రం మేధావేనట. ఆ లక్షణాలేమిటో ఒకసారి పరిశీలిస్తే..

**1. ప్రతి విషయం గురించి అమితమైన ఆసక్తి**

ఒకే అంశానికి పరిమితం కాకుండా నిరంతరం భిన్న విషయాలను పఠించి వాటిని నేర్చుకోవడం మేధావి లక్షణం. జీనియస్‌లంతా ఇలాగే చేస్తారట.

**2.మీలో మీరు మాట్లాడుకోవడం**

సాధారణంగా కొంతమంది వ్యక్తులు తమలో తాము మాట్లాడుకుంటుంటారు. అప్పుడప్పుడు ఆ మాటలు బయటకు కూడా వినిపిస్తాయి. వారిని చూసి కొంతమంది నవ్వుకుంటారు కూడా. అయితే, అలా మాట్లాడుకునేవారు అస్సలు సిగ్గుపడొద్దట. ఎందుకంటే మేధావులు అలాగే చేస్తారని అధ్యయనం చెబుతోంది.



**3.పుస్తకాల పురుగు**

సాధారణంగా ఎవరైతే నిత్యం పుస్తకాల్లో మునిగి ఉంటారో వారంతా జీనియస్ అంట. వారు పిచ్చిపట్టిన వారిలా పుస్తకాలు చదువుతూ కనిపిస్తారట.

**4.కష్టాలతో ఎంజాయ్**

మేధావులు కష్టాలను సవాలుగా తీసుకుని, వాటిని సొంత తెలివితేటలతో పరిష్కరించుకొని ఆనందంగా గడిపేస్తారంట.

**5.తప్పులు క్షమించి మర్చిపోగలిగే తీరు**

సాధారణంగా మేధావులు తప్పు చేసిన వారిని క్షమిస్తారట. అసలు ఆ విషయాలను అంతపెద్దగా పట్టించుకోరంట. ఒక వేళ ఎవరైనా ఆ తప్పులను గుర్తు చేస్తే ఎప్పుడు? అవునా అంటూ జీనియస్‌లు ప్రతిస్పందిస్తారంట.

# విశ్వవిద్యాలయానికి నిధులివ్వండి

బెంగళూరు : రాష్ట్రంలో గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్ విశ్వవిద్యాలయ స్థాపనకు రూ.100 కోట్లు మంజూరు చేయాలని ఆ శాఖ మంత్రి హెచ్.కె.పాటిల్ కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మంగళవారం ఆయన దిల్లీలో వివిధ రాష్ట్రాల గ్రామీణాభివృద్ధి, పంచాయతీ రాజ్ శాఖల మంత్రుల సదస్సులో పాల్గొన్నారు. రాష్ట్రప్రభుత్వ విశ్రాంత ప్రధాన కార్యదర్శి ఎస్.వి.రంగనాథ్ నేతృత్వంలోని సమితి నివేదిక ఆధారంగా విశ్వవిద్యాలయ స్థాపనకు గదగ్ జిల్లాలో 353 ఎకరాల భూమిని గుర్తించినట్లు చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం రూ.15 కోట్లు కేటాయించిందన్నారు. ఈ రంగంలో మరిన్ని అధ్యయనాలకు ప్రత్యేక విశ్వవిద్యాలయం అవసరాన్ని నొక్కిచెప్పారు.

# జివియంసి మున్సిపల్ ఎన్నికలకు పూర్తి స్థాయిలో ఏర్పాట్లు

## ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించడానికి తగు చర్యలు చేపడుతున్నాము

### జిల్లా కలెక్టర్ వి.వినయ్ చంద్





విశాఖపట్నం : మున్సిపల్ ఎన్నికలకు ఏర్పాట్లు చురుకుగా జరుగుతున్నాయని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అథారిటీ వి.వినయ్ చంద్ వివరించారు. బుధవారం ఉదయం కలెక్టరు ఆంధ్రాయూనివర్సిటీ భవనంలో ఓట్లు లెక్కింపు కేంద్రాల ఏర్పాట్లను జి.వి.ఎం.సి కమిషనరు నాగలక్ష్మి తో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టరు జి.వి.ఎం .సి, రెవెన్యూ అధికారులకు పలు సూచనలు ఇచ్చారు. కౌంటింగు ప్రక్రియలో సిబ్బందికి ఎటువంటి సమస్య రాకుండా తగు ఏర్పాట్లు గావించాలన్నారు. తదుపరి కలెక్టరు మాట్లాడుతూ జి.వి.ఎం.సి ఎన్నికలకు సంబంధించి మెటీరియల్ ప్రొక్యూర్ మెంటు నుండి కౌంటింగు ప్రక్రియ వరకు 21 యాక్టివిటీస్ ఉంటాయని, వీటి కోసం నోడల్ అధికారులను నియమించడం జరిగిందన్నారు. ఎన్నికల నిర్వహణకు సంబందించి అధికారులకు సిబ్బందికి శిక్షణ యివ్వడం జరిగిందన్నారు. బ్యాలెట్ పేపర్ల ప్రింటింగు ఈ రోజు నుండి జరుగుతుందన్నారు. 14వ తేదిన కౌంటింగుకు ఆంధ్రా యూనివర్సిటీలో అన్ని ఏర్పాట్లు జరుగుతున్నాయన్నారు. 98 వార్డులకు కౌంటింగు ఒకే చోట జరగడం వల్ల సౌకర్యంగా ఉంటుందన్నారు. మిగిలిన మునిసి పాలిటీలలో కూడా ఒకే చోట కౌంటింగు కు ఏర్పాట్లు గావిస్తున్నారన్నారు. జిల్లాలో 440 సమస్యాత్మక ప్రాంతాలలో పటిష్టంగా బందోబస్తు ఏర్పాట్లు గావించడం జరుగుతోందన్నారు. ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరుగడానికి పూర్తి స్థాయిలో ఏర్పాట్లు గావిస్తున్నామని స్పష్టం చేశారు. పోలింగు స్టేషన్లలో అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించడం జరుగుతుందన్నారు.

**ఓటర్లకు విజ్ఞప్తి :**

ఓటర్లందరూ వారి ఓటు ఎక్కడవేయాలో తెలుసుకుని తప్పక ఓటు వేయాలన్నారు. ఓటర్లందరికి ఓటింగ్ సమయం, తేదీలను బల్క్ ఎస్ ఎం ఎస్ ల ద్వారా తెలియ జేస్తున్నామన్నారు. 11000 మంది ప్రభుత్వ అధికారులు సిబ్బంది, 3- 4 వేల పోలీసు సిబ్బంది ఎన్నికల విధులలో పాల్గొంటారన్నారు. కోవిడ్ టీకా వేసుకున్న వారు 30 ని. ల విశ్రాంతి తీసుకున్న తదుపరి ఓటింగు కు వెళ్ల వచ్చని తెలిపారు.

## జోనల్ స్థాయిలో ఎన్నికల ఫెసిలిటేషన్ డెస్క్ ఏర్పాటు

### - జివిఎంసి కమిషనర్ ఎస్.నాగలక్ష్మి

విశాఖపట్నం : రాష్ట్ర మున్సిపల్ ఎన్నికల అధారిటీ మరియు సి.డి.ఎం.ఎ ఆదేశాల ప్రకారం జివిఎంసికు జరుగుచున్న ఎన్నికలలో ఓటర్లకు, పోటీచేయు అభ్యర్ధులకు, వివిధ రాజకీయ పక్షాలకు ఎన్నికల నిర్వహణకు సంబంధించిన విషయాలను వివరంగా అందించేందుకు గాను, జోనల్ స్థాయిలో ఫెసిలిటేషన్ డెస్కులు ఏర్పాటుచేసి, అక్కడి సిబ్బందిని నియమించి, తగు శిక్షణను కల్పించి, జివిఎంసి కి సంబంధించి ఎన్నికల యొక్క పోలిస్ స్టేషన్ల, ఓటర్లు వివరములు తెలపడం, పోటీ చేయు అభ్యర్ధుల ప్రచారం నిమిత్తం వాహనాల మంజూరు, అభ్యర్ధులు ప్రకటనలు చేసుకునేందుకు గాను తగు పర్మిషన్లను పొందుటకు దరఖాస్తు చేసుకోవలసిన అధికారుల వివరాలు తెలపడం, ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలుపై ఏదైనా ఫిర్యాదులు ఉన్నట్లయితే, ఫిర్యాదు చేయవలసిన ఫోన్ నెంబరు వివరాలు మొదలగునవి ఫెసిలిటేషన్ డెస్క్ వద్ద ఏర్పాటుచేసి వాటి వివరములు సంబంధిత ఓటర్లు, పోటీ చేయు అభ్యర్ధులు, రాజకీయ పక్షాలు మొదలగు వారు ఎవరైనా వచ్చి వివరాలుల అడిగినచో, సవివరంగా అందించాలని అందరు జోనల్ కమిషనర్లకు జివిఎంసి కమిషనర్ ఆదేశాలు జారీ చేశారని తెలిపారు. కావున, పోటీ చేస్తున్న అభ్యర్ధులుగాని, ఓటర్లుగాని, రాజకీయ పక్షాల ప్రతినిధులుగాని, వివరాలు కొరకు సంబంధిత జోనల్ కమిషనర్ వారిని సంప్రదించవలసినదిగా కమిషనర్ పత్రికా ప్రకటన ద్వారా కోరారు.

# జిల్లాల వారిగా ఏకగ్రీవాల వివరాలు




అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల ఉపసంహరణ ఘట్టం ముగిసింది. ఎన్నికలు జరుగనున్న 12 కార్పొరేషన్లు, 75 మున్సిపాలిటీల పరిధిలో మొత్తం 17,418 నామినేషన్లు దాఖలు కాగా, 2,900 మందికిపైగా అభ్యర్ధులు తమ నామినేషన్లను ఉపసంహరించు కున్నారు. కాసేపట్లో అభ్యర్థుల తుది జాబితాను రాష్ట్ర ఎన్నికల కమీషన్ అధికారికంగా ప్రకటించనుంది. మున్సిపల్ ఎన్నికల పోలింగ్ ఈనెల 10న జరుగనుండగా, 14న ఫలితాలు వెలువడునున్నాయి. ఇక ఏకగ్రీవాల విషయానికొస్తే.. పంచాయతీ ఎన్నికల తరహాలోనే ఈ ఎన్నికల్లోనూ వైఎస్సార్సీపీ తన హవాను కొనసాగించింది.

చిత్తూరు కార్పొరేషన్‌లో వైఎస్సార్సీపీ పాగా..

చిత్తూరు కార్పొరేషన్ పరిధలోని 50 డివిజన్లకు గాను 37 డివిజన్లు ఏకగ్రీవం కావడంతో ఎన్నికలతో సంబంధం లేకుండా కార్పొరేషన్‌ను వైఎస్సార్సీపీ కైవసం చేసుకంది. దీంతోపాటు జిల్లాలోని పుంగనూరు, పలమనేరు మున్సిపాలిటీలు కూడా వైఎస్సార్సీపీ ఖాతాలో చేరాయి. మంత్రి పెద్దిరెడ్డి రాంచంద్రారెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న పుంగనూరు మున్సిపాలిటీలో మొత్తం 31 వార్డులను వైఎస్సార్సీపీ ఏకగ్రీవం చేసుకుంది. ఇక పలమనేరు మున్సిపాలిటీలో 26 వార్డులకు గాను 18 వార్డులు, నగరి మున్సిపాలిటీలో 7 వార్డుల్లో వైఎస్సార్సీపీ అభ్యర్థుల ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మదనపల్లి మున్సిపాలిటీలో 35 వార్డులకు గాను 15 వార్డులు ఏకగ్రీవం అయ్యాయి. తిరుపతి కార్పొరేషన్ పరిధిలోని 19 డివిజన్లను వైఎస్సార్సీపీ ఏకగ్రీవం చేసుకుంది.

వైఎస్సార్ జిల్లాలో తిరుగేలేదు..

పులివెందుల మున్సిపాలిటీలోని అన్ని వార్డుల్లో వైఎస్సార్సీపీ అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మొత్తం 33 వార్డుల్లో వైఎస్సార్సీపీ అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. రాయచోటి మున్సిపాలిటీలోని 34కు 34 వార్డులు, ఎర్రగుంట్ల మున్సిపాలిటీ లోని 20 వార్డుల్లో 13 స్థానాల్లో, బద్వేలు మున్సిపాలిటీలోని 35 వార్డులకు గాను 10 వార్డుల్లో, ప్రొద్దుటూరు మున్సిపాలిటీలోని 41 వార్డులకు గాను 9 వార్డుల్లో వైఎస్సార్సీపీ అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కడప కార్పొరేషన్‌లోని 50 డివిజన్లలో 23 స్థానాల్లో వైఎస్సార్సీపీ అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

వైఎస్సార్సీపీ ఖాతాలో డోన్, ఆత్మకూరు మున్సిపాలిటీలు..

కర్నూల్ జిల్లాలోని డోన్ మున్సిపాలిటీని వైఎస్సార్సీపీ కైవసం చేసుకుంది. మున్సిపాలిటీ పరిధిలోని 32 వార్డులకు గాను 22 వార్డుల్లో వైఎస్సార్సీపీ అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆత్మకూరు మున్సిపాలిటీ పరధిలోని 24 వార్డులకు గాను 15 వార్డుల్లో వైఎస్సార్సీపీ అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కర్నూలు కార్పొరేషన్‌లోని 34, 35 డివిజన్లలో వైఎస్సార్సీపీ అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నంద్యాల మున్సిపాలిటీలో 42 వార్డులకు గాను 12, ఆళ్ళగడ్డ మున్సిపాలిటీలోని 27 వార్డులకు గాను 8, ఎమ్మిగనూరు మున్సిపాలిటీలో 2, ఆదోని మున్సిపాలిటీలో 9, నందికొట్కూరు మున్సిపాలిటీలోని 29 వార్డులకు గాను 4 వార్డులో వైఎస్సార్సీపీ అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

అనంతపురం జిల్లాలోని గుత్తి మున్సిపాలిటీలో 6 వార్డులు, ధర్మవరం మున్సిపాలిటీలో 10 వార్డులు, గుంతకల్లు మున్సిపాలిటీలోని 3 వార్డులు, తాడిపత్రిలో 2 వార్డులను వైఎస్సార్సీపీ ఏకగ్రీవం చేసుకుంది.

ప్రకాశం జిల్లాలో మాచర్ల మున్సిపాలిటీలో 31 వార్డుల్లో వైఎస్సార్సీపీ అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. చీరాల మున్సిపాలిటీలోని 33 వార్డులకు గాను 3, గిద్దలూరు మున్సిపాలిటీలో 20 వార్డులకు 7, మార్కాపురం మున్సిపాలిటీలోని 35 వార్డులకుగాను 5 వార్డులు, కనిగిరి నగర పంచాయతీలోని 20 వార్డులకు గాను 7 వార్డుల్లో వైఎస్సార్సీపీ అభ్యర్థులు ఎకగ్రీవంగా ఎన్నికయ్యారు.

నెల్లూరు జిల్లాలోని సూళ్లూరుపేట మున్సిపాలిటీలోని 25 వార్డులకు గాను 13 వార్డుల్లో, ఆత్మకూరు మున్సిపాలిటీలోని 23 వార్డుల్లో 6 వార్డులు, నాయుడుపేట మున్సిపాలిటీలోని 25కి గాను 21 వార్డుల్లో వైఎస్సార్సీపీ అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

మాచర్ల, పిడుగురాళ్ల వైఎస్సార్సీపీ క్లీన్‌స్వీప్..

గుంటూరు జిల్లాలోని మాచర్ల, పిడుగురాళ్ల మున్సిపాలిటీలు వైఎస్సార్సీపీ క్లీన్‌స్వీప్ చేసింది. మాచర్ల మున్సిపాలిటీలోని మొత్తం 31 వార్డుల్లో, పిడుగురాళ్లలోని మొత్తం 33 వార్డుల్లో వైఎస్సార్సీపీ అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వినుకొండ మున్సిపాలిటిలో 7, రేపల్లె మున్సిపాలిటీలో 4, సత్తెనపల్లిలో 2, తెనాలిలో 2, గుంటూరు కార్పొరేషన్‌లో 1 డివిజన్( 48వ డివిజన్)ను వైఎస్సార్సీపీ కైవసం చేసుకుంది. కృష్ణా జిల్లా ఉయ్యూరు నగర పంచాయతీలో 2 వార్డులు, తిరువూరు నగర పంచాయతీలో 2 వార్డులు, నూజివీడు మున్సిపాలిటీలోని 32 వార్డులకు గాను 2 వార్డులను వైఎస్సార్సీపీ ఏకగ్రీవం చేసుకుంది.తూర్పు గోదావరి జిల్లా రామచంద్రాపురం, తుని మున్సిపాలిటీల్లోనూ వైఎస్సార్సీపీ హవా కొనసాగింది. రామచంద్రాపురం మున్సిపాలిటీలో 28 వార్డులకు గాను 10 వార్డులు, తుని మున్సిపాలిటీలోని 30 వార్డులకుగాను 15 వార్డులు, అమలాపురం మున్సిపాలిటీలోని 30 వార్డులకు గాను 6, పిఠాపురంలో 6, సామర్లకోటలో 28 వార్డుల్లో 2, ముమ్మిడివరంలో 20 వార్డుల్లో 1 వార్డును వైఎస్సార్సీపీ ఏకగ్రీవం చేసుకుంది.

పశ్చిమ గోదావరి జిల్లా ఏలూరు కార్పొరేషన్‌లో 3 డివిజన్లు, కొవ్వూరు మున్సిపాలిటీలో 9 వార్డులు, నర్సాపురం మున్సిపాలిటీలో 31 వార్డులకు గాను 3 వార్డులను వైఎస్సార్సీపీ ఏకగ్రీవం చేసుకుంది.

విశాఖ జిల్లాలోని యలమంచిలి మున్సిపాలిటీలో 25 వార్డులకు గాను 3 వార్డులను వైఎస్సార్సీపీ కైవసం చేసుకుంది. శ్రీకాకుళం జిల్లా పాలకొండ మున్సిపాలిటీలో 20 వార్డులకుగాను 2 వార్డులు, పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీలో 31 వార్డులకు గాను 2 వార్డుల్లో వైఎస్సార్సీపీ ఏకగ్రీవం.

విజయనగరం జిల్లా పార్వతీపురం మున్సిపాలిటీలోని 30 వార్డులకు గాను 6 వార్డులు, బొబ్బిలి మున్సిపాలిటీలో 1 వార్డులో వైఎస్సార్సీపీ ఏకగ్రీవం.

# స్వరూపానందేంద్రను కలిసిన సీపీఐ నారాయణ



సీపీఐ జాతీయ కార్యదర్శి కే నారాయణ బుధవారం విశాఖ శ్రీ శారదాపీఠాన్ని సందర్శించారు. రాజశ్యామల అమ్మవారిని దర్శించుకున్నారు. పీఠం ప్రాంగణంలోని దేవతామూర్తుల ఆలయాలను సందర్శించారు. అనంతరం పీఠాధిపతులు స్వరూపానందేంద్ర సరస్వతీ స్వామిని కలిసి ఆశీస్సులు అందుకున్నారు



*పెందుర్తిలో భారీగా పట్టుబడిన నగదు(పెందుర్తి)కార్పోరేషన్ ఎన్నికల నేపేధ్యంలో పెందుర్తి లో పోలీసులు వాహనాలను తనికీ చేస్తుండగా19 లక్షలరూపాయలతో పట్టుబడిన కారు వివరాలు తెలియాల్సి వుంది.*

# వైసీపీ లో కి కాశీ విశ్వనాధ్



విజయసాయిరెడ్డి సమక్షంలో కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఎంపీ విజయసాయిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో సుపరిపాలన చూసి కాశీ విశ్వనాథ్ వైఎస్సార్ సీపీలో చేరారన్నారు.పంచాయతీ ఎన్నికల్లో 90 శాతం ప్రజలు అధికార పార్టీకి పట్టం కట్టారని, విశాఖ మున్సిపల్ ఎన్నికల్లోనూ విజయం సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు.కాశీ విశ్వనాధ్ పార్టీలో చేరడంతో స్థానికంగా మరేంత బలం పెరిగిందని మీడియా ముఖంగా తెలుయ జేశారు.రానున్న రోజుల్లో టీడీపీ పూర్తి స్థాయిలో ఖాళీ అవుతుందని అయన అన్నారు. రానున్న జీవీఎంసీ ఎన్నికల్లో వైసీపీ విజయం సాధించి సిఎం కు గిఫ్ట్ గా ఇస్తామని,అలాగే ప్రజల్లో ఇప్పటికే ఎనలేని ఆదరణ ఉందని మరోసారి తెలియజేశారు. ఈ సందర్భంగా కాశీ అసోసియేట్స్ అధినేత కాశీ విశ్వనాధ్ మాట్లాడుతూ జగన్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షిస్తులై తన అనుచరులతో కలిసి వైసీపీ లో చేరానని తెలిపారు.

రానున్న స్థానిక సమరంలో జిల్లాలో వైసీపీకి జీవీఎంసీ పీఠాన్ని కానుకగా అందించేందుకు కృషి చేస్తానని తెలిపారు

# కొవాగ్జిన్' క్లినికల్ సామర్థ్యం 81%

## వెల్లడించిన భారత్ బయోటెక్

హైదరాబాద్: కరోనా నిరోధక టీకా కొవాగ్జిన్ మూడో దశ క్లినికల్ ట్రయల్స్ ఫలితాలను భారత్ బయోటెక్ సంస్థ ప్రకటించింది. వైరస్ నివారించడంలో తాము అభివృద్ధి చేసిన టీకా మధ్యంతర క్లినికల్ సామర్థ్యం 81శాతంగా ఉన్నట్టు ఆ సంస్థ వెల్లడించింది. సుమారు 25,800 మంది వాలంటీర్లపై పరీక్షలు నిర్వహించినట్టు భారత్ బయోటెక్ స్పష్టంచేసింది. ఈ దశలో ఫలితాలు గతంతో పోలిస్తే మెరుగైనట్టు తెలిపింది. దేశంలో అత్యవసర వినియోగం కింద ఇప్పటికే కొవాగ్జిన్ ప్రజలకు అందుబాటులోకి వచ్చిన విషయం తెలిసిందే. అయితే, మరింత సమాచారంతో పాటు కొవాగ్జిన్ సామర్థ్యాన్ని అంచనా వేసేందుకు టీకాపై క్లినికల్ ట్రయల్స్ కొనసాగుతాయని సంస్థ స్పష్టం చేసింది.

కరోనాకు వ్యతిరేకంగా జరుగుతున్న పోరాటంలో ఈ రోజు కీలకమైందని భారత్ బయోటెక్ ఎండీ డాక్టర్ కృష్ణ ఎల్ల అన్నారు. దేశంలోనే అతిపెద్ద క్లినికల్ ట్రయల్స్ చేపట్టామన్నారు. మూడో దశ క్లినికల్ ట్రయల్స్ ఫలితాలు ఆశాజనకంగా ఉన్నాయని తెలిపారు.

VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS .,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com